


TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 31 మే 2026 | వెల : 4/-




## ఆపరేషన్ సింధూర్ 2.0'కు భారత్ సన్నద్ధం

- త్రివిధ దళాలు అలర్ట్ అన్న ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది!
- భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు
- శత్రు దేశాల కుతంత్రాలను తిప్పికొట్టేందుకు, దేశ రక్షణే ధ్యేయంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సన్నద్ధమవుతోంది
- కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ చర్యలకు ప్రతిస్పందనగా భారత్ అవలంబించిన కఠిన సైనిక వైఖరి ఇంకా కొనసాగుతూనే ఉంది



## యువతకు గుడ్ న్యూస్

- 91 వేల మందికి రాజీవ్ యువవికాసం
- గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి రూ.2546.24 కోట్లతో వార్షిక రుణప్రణాళిక
- 91 వేల మందికి రాజీవ్ యువవికాసం
- రూ.2085 కోట్ల సబ్సిడీ, రూ.461.24 కోట్ల బ్యాంకు రుణం ఆధారంగా పథకాలు అమలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి రూ.2546.24 కోట్లతో వార్షిక రుణప్రణాళికను ఆమోదించినట్లు ట్రైకార్ ఎండీ బీఎం సంతోష్ తెలిపారు. ఇందులో రూ.2085 కోట్ల సబ్సిడీ, రూ.461.24 కోట్ల బ్యాంకు రుణం ఆధారంగా పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. రాజీవ్ యువవికాసం కింద 91,687 మందికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేయనున్నారు. శుక్రవారం ట్రైకార్ బోర్డు సమావేశం జరిగింది. ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్, అధికారులు లక్ష్మీ ప్రసాద్, శంకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ బీఎం సంతోష్ - మిగతా3లో

# వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తాం



- మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయం
- బీఆర్‌ఎస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్‌ఎస్ ఎన్నికల నుంచి తప్పుకుంటుందా అని ప్రశ్న
- కేసీఆర్ రైతుల ముసుగులో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శ
- హరీశ్‌రావు వైఎస్‌ఆర్ దగ్గరికి ఎందుకు వెళ్లారు?

హైదరాబాద్

బీఆర్‌ఎస్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్‌ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ రైతుల ముసుగులో రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నామని, ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నామని అన్నారు. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందని, దేశంలోనే మొదటిసారిగా ఎక్కడాలేని విధంగా రైతు డిస్కం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తాము ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నామన్న రేవంత్ రెడ్డి.. మాజీ మంత్రి హరీశ్‌రావు తాము తీరుస్తున్న అప్పుల - మిగతా3లో




## "విశ్వగురువు అని ప్రగల్భాలు పలకడమే

- ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేరు"
- మోదీపై రాహుల్ విమర్శలు
- దేశంలో విద్యావ్యవస్థ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది
- దేశానికి చదువుకున్న ప్రధానమంత్రి అవసరం ఎంతైనా ఉంది
- కేజ్రీవాల్ ఘాటు వ్యాఖ్యలు

## ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్ ఒకటి



- విపక్షాల విమర్శల వేళ సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- గత కొంతకాలంగా ఎస్ఐఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న విపక్షాలు
- సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు"



## తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు

- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- మహబూబ్‌బాద్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- ఈ ఐదు జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం
- గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం

హైదరాబాద్

సూర్యుడు భగభగమంటున్నాడు. ఈ ఎండలకు తెలంగాణ ప్రజలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. మరోవైపు తీవ్రమైన వడగాల్పులతో సతమతమవుతున్నారు. తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఇవాళ తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, - మిగతా3లో

## కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో భారీ రద్దీ

- ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న చార్‌ధామ్ యాత్ర
- కేథార్‌నాథ్ ధామ్‌కు భారీగా తరలివస్తున్న భక్తులు
- ఆ నడక మార్గంలో భారీగా రద్దీ
- దీంతో ఇబ్బంది పడుతున్న వృద్ధ భక్తులు, చిన్నారులు



## రాజస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం

- పట్టపగలే చిమ్మచీకట్లు!
- రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో చెలరేగిన ఇసుక తుపాన్
- ఆ తరువాత కురిసిన భారీ వడగళ్ల వాన





## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

- జూన్ 3న ప్రమాణస్వీకారం
- జూన్ 3న డీకే ప్రమాణస్వీకారం
- స్వయంగా ప్రకటించిన కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్

## రాష్ట్రంలో కొత్త మార్గంలో హైస్పీడ్ రైలు కారిడార్

- 236 కి.మీ నుంచి 123 కి.మీలకు తగ్గిన ప్రాజెక్టు దూరం
- తెలంగాణలో కొత్త మార్గంలో హైస్పీడ్ రైలు కారిడార్
- భారత్ సిటీ-డ్రైపోర్ట్-హాలియా-వాడపల్లి మీదుగా బుల్లెట్ ట్రైన్
- హైదరాబాద్-చెన్నై ప్రాజెక్ట్ ఎలైన్‌మెంట్‌లో కీలక మార్పులు చేసిన రైల్వేశాఖ



హైదరాబాద్

హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్‌కి సంబంధించి ఎలైన్‌మెంట్‌లో కీలక మార్పులు జరుగుతున్నాయి. తెలంగాణలో మొదటగా ఈ కారిడార్‌ను శంషాబాద్‌లో ప్రారంభించి బాటసింగారం, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ప్రతిపాదించారు. కానీ ఇప్పుడు సర్వేలో ఎలైన్‌మెంట్ మారింది. ఇప్పుడు దీన్ని శంషాబాద్? నుంచి భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి మీదుగా ప్రతిపాదించారు. ప్రస్తుతం దీనికి సంబంధించి సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. హైదరాబాద్ - చెన్నై హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టు తెలంగాణలో మొదలై ఏపీ మీదుగా తమిళనాడులో ముగిసేలా రూపకల్పన చేశారు. మొదట ప్రతిపాదించిన మేరకు తెలంగాణలో - మిగతా3లో

# రాజస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం



రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుపానుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది.

### పట్టపగలే కమ్ముకున్న చీకట్లు

రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తుపాను విరుచుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి.

### భారీ వర్షం

ఇసుక తుపానుకు స్థానిక మార్కెట్లలో గందరగోళం నెలకొంది. బలమైన గాలులు, ఇసుక తుపాన్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. ఈ భీకర గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కరెంటు స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వడగళ్ల వర్షం కురిసింది. దట్టమైన ఇసుక తుఫాను, భారీ వర్షం కారణంగా స్థానికుల రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్దార్‌షహర్ ప్రాంతంలో ధూళి మేఘాల తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఆకాశాన్ని ఇసుక మేఘాలు పూర్తిగా కమ్మేయడంతో, పట్టపగలే దట్టమైన చీకట్లు అలుముకున్న దృశ్యాలు చూపరులను భయాందోళనలకు గురిచేశాయి.

### మరో 4-5 రోజులపాటు ఇదే పరిస్థితి

వెస్టన్ డిస్టబెన్స్ వల్ల రాజస్థాన్‌లో మరో 4,5 రోజులపాటు ఇదే విధంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో ఇసుక తుపానులు కూడా కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు వద్దని శనివారం సూచించింది.

వాస్తవానికి గడచిన 24 గంటల్లో రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులతో కూడిన తుపానులు, వర్షాలు సంభవించాయి. కాగా ధోల్‌పూర్ జిల్లాలోని బారి ప్రాంతంలో అత్యధికంగా 58 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం సమాచారం ప్రకారం, బికనీర్, జైపూర్, అజ్మీర్, భరత్‌పూర్, కోట, జోధ్‌పూర్, ఉదయ్?పూర్ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు గంటకు 60 నుంచి 70 కి.మీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తర వర్షాలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇంకొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వానలతోపాటు పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించింది. రాష్ట్రంలో ఇలాంటి వాతావరణ పరిస్థితులు మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని, కనుక ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కాగా, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా, చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, ఇది తీవ్ర వేడిమి, వడగాల్పుల నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు తెలిపారు.

### ఇంతకీ వెస్ట్రన్ డిస్టర్బెన్స్ అంటే ఏమిటి?

వెస్టన్ డిస్టర్బెన్స్ అనేది మధ్యధరా సముద్ర ప్రాంతంలో ఏర్పడి, భూమికి అత్యంత ఎత్తులో వీచే జెట్ స్ట్రీమ్స్ అనే బలమైన పశ్చిమ గాలుల ద్వారా భారత ఉపఖండం వైపు కొట్టుకువచ్చే ఒక అల్పపీడన వ్యవస్థ. పశ్చిమ దిశ నుంచి ప్రయాణిస్తూ కాస్పియన్, అట్లాంటిక్ మహాసముద్రాల నుంచి తేమను గ్రహించే ఈ తుపాను వ్యవస్థ, హిమాలయ పర్వతాలను ఢీకొన్నప్పుడు జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి ఉత్తర పర్వత ప్రాంతాలలో భారీ హిమపాతాన్ని, అలాగే పంజాబ్, హరియాణా, రాజస్థాన్, దిల్లీ వంటి మైదాన ప్రాంతాలలో అకాల వర్షాలు, ఈదురు గాలులు, ఇసుక తుపానులను తీసుకువస్తుంది. శీతాకాలంలో కురిసే ఈ వర్షాలు భారతదేశంలో రబీ పంటలకు (ముఖ్యంగా గోధుమలకు) ఎంతో మేలు చేకూరుస్తాయి. కానీ ఎండాకాలంలో దీని వల్ల తీవ్రమైన దుమ్ము తుపానులు, వడగళ్ల వానలు పడతాయి. దీని చాలా వరకు ఆస్తి నష్టాన్ని, కొన్నిసార్లు ప్రాణనష్టానికి కారణమవుతుంటాయి.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్



కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టనున్నారు. శనివారం సాయంత్రం బెంగళూరులో జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ సీఎం సిద్ధరామయ్య డీకే పేరును ప్రతిపాదించగా ఎమ్మెల్యేలంతా సమర్థించారు. దీంతో కర్ణాటక కాంగ్రెస్ సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏఐసీసీ పరిశీలకులు ప్రకటించారు. అయితే కేవలం పది నిమిషాల్లోనే సీఎల్పీ భేటీ ముగియడం గమనార్హం.

### జూన్ 3న ప్రమాణ స్వీకారం

కర్ణాటక కొత్త ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రమాణస్వీకారోత్సవం జూన్ 3న జరగనుంది. ఈ విషయాన్ని కర్ణాటక కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జీసీ చంద్రశేఖర్ ప్రకటించారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవం లోక్‌భవన్‌లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిరాడంబరంగా నిర్వహించాలనే ఉద్దేశంతోనే సీఎం ప్రమాణస్వీకారోత్సవ వేదికను లోక్‌భవన్‌కు మార్చినట్లు చంద్రశేఖర్ చెప్పారు. ట్రాఫిక్ రద్దీ తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఎవరు కూడా లోక్‌భవన్‌కు రావద్దన్నారు. పార్టీ నిర్ణయానికి అందరూ సహకరించాలని చంద్రశేఖర్ కోరారు.

### గవర్నర్‌తో డీకే భేటీ

కాగా, డీకే శివకుమార్ ఈ రోజు ఉదయం? లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే, గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

### మంత్రివర్గంలో సిద్ధరామయ్య కొడుకు?

శివకుమార్? సీఎం అయ్యాక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందకంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, కొత్త క్యాబినెట్‌లో తన తరఫున మంత్రుల జాబితాను పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పరిశీలన కోసం అందించారు. అందులోనూ తన కుమారుడు, ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్రకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు, కీలక శాఖలు కేటాయించాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, సిద్ధరామయ్య ప్రభుత్వంలోని మంత్రుల్లో దాదాపు సగం మందికి కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని సమాచారం.

### సీఎం మార్పు వల్ల నో యూజ్

కర్ణాటక కాంగ్రెస్? సర్కార్?పై బీజేపీ ఎంపీ, మాజీ సీఎం బసవరాజ్? బొమ్మై శనివారం విమర్శల వర్షం కురిపించారు. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో అర్థవంతమైన మార్పు వచ్చే అవకాశమే లేదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కర్ణాటక భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. సరైన పాలన లేకపోవడం, అభివృద్ధి శూన్యం కావడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా ఓబీసీ సామాజిక వర్గంలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. వారి అసంతృప్తి భవిష్యత్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని జోస్యం చెప్పారు. "ప్రస్తుతం రాష్ట్రం భారీ రుణాల భారంతో కొట్టుమిట్టాడుతోంది. సుపరిపాలన, అభివృద్ధి లేక ప్రజల్లో నైరాశ్యం అలముకుంది. ప్రజలు, ప్రత్యేకించి ఓబీసీ వర్గం నిరంతరం నిరాశకు గురవుతున్నారు. అది ప్రభావం వచ్చే ఎన్నికల్లో కనిపిస్తుంది" అని బొమ్మై హెచ్చరించారు. సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కర్ణాటక కాంగ్రెస్?లో నాయకత్వ మార్పు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తరుణంలో బొమ్మై ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

కాగా, సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్?చంద్ గెహ్లోత్? ఆమోదించడంతో పాటు మంత్రిమండలిని కూడా రద్దు చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు సిద్ధరామయ్యను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు. కాగా ఈ రోజు సాయంత్రం జరగనున్న సీఎల్?పీ సమావేశంలో డీకే శివకుమార్?ను లాంఛనగా ముఖ్యమంత్రిగా ఎన్నుకునే అవకాశం కనిపిస్తోంది. ఇది కాస్త సజావుగా సాగితే, ఆ తర్వాత రాజ్యసభ నామినేషన్లు, ఎమ్మెల్సీ పదవులతో సహా కీలక నియామకాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

# "విశ్వగురువు అని ప్రగల్భాలు పలకడమే

దేశ విద్యావ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ పూర్తిగా నాశనం చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం తీవ్ర విమర్శలు చేశారు. ఒకవైపు దేశాన్ని విశ్వగురువుగా చెప్పుకుంటున్న మోదీ సర్కార్, కనీసం ఒక్క పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేకపోతోందని ఆయన ఆరోపించారు.

అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం శనివారం భారతదేశ వ్యాప్తంగా 'సీయూఈటీ-యూజీ 2026 పరీక్ష' నిర్వహించారు. అయితే సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కొన్ని కేంద్రాల్లో పరీక్ష ఆలస్యమైందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ, ప్రధాని మోదీని ఉద్దేశించి ఎక్స్ వేదికగా ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చార పరీక్షాఏ। ఏక కరోడ? బచ్చే। ఏక భీ ఈమానదారీ సే నహీం హో పాఈ।

దావే " విశ్వగురు" కే, మగర దేశ మేం ఏక పరీక్షా నహీం కరవా సకతే - మోదీ జీ నే పూరీ శిక్షా వ్యవస్థా తబాహ కర దీ హై।

జిస పీఢ?¯కా భవిష్య ఆప బర్బాద కర రహే హైం - వహీ పీఢ?¯ ఆపకా హిసాబ కరేగీ।ద="" జూ൧--- ఖీఘ్రష్ఠబశ్రీ ష్ట్రుఅన్ష్ణఱ (ఏఖీఘ్రష్ఠబశ్రీష్ట్రుఅన్ష్ణఱ) ఖీఎ 30, 2026

"నీట్?, సీబీఎస్?ఈ, ఎస్?ఎస్?సీ, నేడు సీయూఈటీ. మొత్తం నాలుగు పరీక్షలు, ఒక కోటి మంది విద్యార్థులు. ఒక్క పరీక్షను కూడా నిజాయితీగా నిర్వహించలేకపోయారు. తాము విశ్వగురువు అని ప్రగల్భాలు పలుకుతున్నారు. కానీ దేశంలో కనీసం ఒక్క పరీక్షను కూడా నిర్వహించే సామర్థ్యం లేదు. మోదీజీ మొత్తం విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారు. అయితే మీరు ఏ తరం భవిష్యత్తునైతే పాడు చేశారో, అదే తరం మిమ్మల్ని నిలదీస్తుంది. జవాబుదారీలను చేస్తుంది."

ఇంతకు ముందు కూడా రాహుల్ గాంధీ, ప్రధాని మోదీని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?లపై తీవ్ర విమర్శలు చేశారు. సీబీఎస్?ఈ వివాదంపై పీఎం మోదీ మౌనం వహించడం, విద్యాశాఖమంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఆయనకు కేవలం తన ప్రభుత్వ మనుగడపైనే శ్రద్ధ ఉందని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై లేదని రాహుల్ విమర్శించారు. అంతేకాదు నీట్? పేపర్? లీక్?పై ఆందోళన చేపట్టిన విద్యార్థులతో, తాను జరిపిన సంభాషణకు సంబంధించిన ఒక వీడియోను కూడా రాహుల్? ఎక్స్?లో పోస్టు చేశారు. దేశానికి ఒక చదువుకున్న ప్రధానమంత్రి కావాలి: కేజ్రీవాల్?

మరోవైపు నీట్? పేపర్ లీక్ కావడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దేశ విద్యావ్యవస్థ మాఫియా గుప్పిట్లోకి వెళ్లిపోయిందని ఆరోపించారు. నీట్ పరీక్ష పత్రాలను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ఇండియన్ ఎయిర్? ఫోర్స్? సహాయం తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్? పేపర్ లీక్?కు కారణాలు తెలుసుకునే ఉద్దేశం కేంద్రానికి లేదని, దానికి బదులుగా ఇలాంటి వింతైన పనులకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఎక్స్ వేదికగా హిందీలో ఓ పోస్టు పెట్టిన కేజ్రీవాల్, మోదీ సర్కార్?పై సెటైర్లు వేశారు. "నీట్? పరీక్ష పేపర్? లీక్ కాకుండా అడ్డుకోవడానికి ఎయిర్? ఫోర్స్‌ను ఉపయోగిస్తారట. దీని వల్ల పేపర్ లీక్?లు ఆగిపోతాయా? మన ప్రభుత్వం చదువుకోని వారిలా ఎలా మాట్లాడుతోంది? ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరీక్షలు జరుగుతుంటాయి. ఎక్కడైనా ఇలాంటి వింత గురించి విన్నామా? వాస్తవానికి వాళ్లకు పేపర్ లీక్ ఆపాలనే ఉద్దేశం లేదు. దేశ విద్యావ్యవస్థ పూర్తిగా మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది." అయితే దీనిని సరిదిద్దడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి ఏదో ఒకటి చేయాలని కేజ్రీవాల్? పిలుపునిచ్చారు. ఒక్కరుగా ఎవరూ ఏమీ చేయలేరని, అందరూ కలిస్తే ఏదైనా సాధ్యమేనని ఆయన అన్నారు. అదే సమయంలో దేశానికి చదువుకున్న ప్రధానమంత్రి అవసరం ఎంతైనా ఉందని, మోదీపై తనదైన స్టైల్?లో సెటైర్ వేశారు. కాగా, ఇంతకు ముందు నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్ష నిర్వహణను పర్యవేక్షించేందుకు కమిటీ ఉన్నా నీట్? పేపర్ ఎలా లీకైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

## ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్ ఒకటి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న వేళ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒకటని అభిప్రాయపడ్డారు. రేయింబవళ్లు ప్రతికూల ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. దిల్లీలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"15 లక్షలకు పైగా బూత్ స్థాయి ఏజెంట్లు, అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల పర్యవేక్షణలో 11 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు ఈ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను రూపొందిస్తున్నారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్నవారందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు. వారందరూ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒక దానిని తయారుచేయడానికి ఎన్నికల సంఘానికి డిప్యూటేషన్‌పై ఉన్నారు. సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

## 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు భారత్ సన్నద్ధం

భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శనివారం (మే 30) సంచలన వ్యాఖ్యలు చేశారు. శత్రు దేశాల కుతంత్రాలను తిప్పికొట్టేందుకు, దేశ రక్షణే ధ్యేయంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సన్నద్ధమవుతోందని ఆయన స్పష్టం చేశారు. కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ చర్యలకు ప్రతిస్పందనగా భారత్ అవలంబించిన కఠిన సైనిక వైఖరి ఇంకా కొనసాగుతూనే ఉందని ఆయన తెలిపారు. మీడియా సంస్థ 'ఏఎన్ఐ'తో మాట్లాడిన జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆపరేషన్ సింధూర్ ఇంకా కొనసాగుతోంది అని స్పష్టం చేశారు. ప్రస్తుత సరిహద్దు పరిస్థితిని ఆయన తాత్కాలిక ఘర్షణల విరమణగా అభివర్ణించారు. పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే శత్రుదేశానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ భవిష్యత్తులో కొత్త ఆపరేషన్ చేపట్టాల్సి వస్తే, కేవలం ఆర్మీ మాత్రమే కాకుండా ఎయిర్ ఫోర్స్, నావికా దళాలు సైతం ఉమ్మడిగా దాడికి సిద్ధంగా ఉన్నాయని ఆయన వివరించారు. తదుపరి యుద్ధం కోసం త్రివిధ దళాలు 24గంటలు సన్నద్ధతతో ఉన్నాయని, వాటి మధ్య సమన్వయాన్ని మరింత పెంపొందిస్తున్నామని తెలిపారు. ఆధునిక యుద్ధ తంత్రం గురించి మాట్లాడుతూ.. "ప్రస్తుత రోజుల్లో యుద్ధభూమి చాలా పారదర్శకంగా మారింది, మన ప్రతి కదలిక అవతలి వారికి తెలిసిపోతుంది. అందువల్ల సరిహద్దు ప్రాంతాల్లో మన సైనికులను, పౌరులను రక్షించడానికి అవసరమైన వ్యూహాత్మక రక్షణ, సైన్య మోహరింపు విషయంలో మనం చాలా జాగ్రత్తగా ఉండాలి" అని ఆర్మీ చీఫ్ పేర్కొన్నారు.

అంతేకాకుండా, కేవలం సరిహద్దుల్లోనే కాకుండా సమాచార యుద్ధంలో గెలవడం కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. దేశం మొత్తం ఏకమై, అధికారిక సమాచారాన్ని విశ్వసించినప్పుడే సమాచార యుద్ధంలో విజయం సాధించగలమని, అలాంటి ఐక్యత ఉన్న దేశం ఎల్లప్పుడూ యుద్ధంలో గెలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

### అసలేమిటి ఈ ఆపరేషన్ సింధూర్?

గత ఏడాది, అంటే 2025 మే 7 -- మే 8 మధ్య రాత్రి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి బలమైన ప్రతీకారంగా భారతదేశం 'ఆపరేషన్ సింధూర్'ను ప్రారంభించింది. అంతకుముందు ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్, బైసారన్ లోయలో పాకిస్థాన్ మద్దతు గల ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఆ ఉగ్రదాడికి గట్టి బుద్ధి చెప్పడానికే భారత సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా పార్ట్-2 ఆపరేషన్ సింధూర్ 2.0కు కూడా త్రివిధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని ఆర్మీ చీఫ్ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో భారీ రద్దీ

ఉత్తరాఖండ్‌లో ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్‌కు భక్తులు పోటెత్తుతున్నారు. బాబా కేదార్‌నాథ్‌ను చూసేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. దీంతో కేదార్‌నాథ్ ధామ్‌కు వెళ్లే 19 కిలోమీటర్ల పొడవైన కాలినడక (ట్రెక్కింగ్) మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ కాలినడక మార్గంలో నెలకొన్న రద్దీకి సంబంధించిన అనేక వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఇవి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేదార్‌నాథ్ ధామ్ ట్రెక్కింగ్ మార్గంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు తీర్థయాత్ర నిర్వహణ, భక్తుల భద్రతకు సంబంధించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ నడక మార్గంలోని భీంబలి, లించోలి, జంగల్‌చట్టి వంటి కీలక ప్రాంతాల్లో దారి అత్యంత ఇరుకుగా ఉండటం వల్ల భక్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఓవైపు వేలాది మంది భక్తులు బాబా కేదార్‌నాథ్ ఆశీస్సుల కోసం కాలినడకన ఈ కఠినమైన యాత్రను సాగిస్తున్నారు. మరోవైపు గుర్రాలు, డోలీలు (పల్లకీలు), స్థానిక సేవా ప్రదాతల రాకపోకలు వివిధ ప్రదేశాలలో రద్దీని మరింత పెంచుతున్నాయి. ఫలితంగా భక్తులు గంటల తరబడి రద్దీలో చిక్కుకుని, ముందుకు సాగడానికి దారి క్లియర్ అయ్యేంత వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, తుంగనాథ్ ధామ్ వద్ద భక్తుల మధ్య జరిగిన ఘర్షణలకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. దీంతో పరిపాలనాపరమైన ఏర్పాట్ల సమర్థతపై తీవ్రమైన చర్చ మొదలైంది. కేథార్‌నాథ్ ధామ్ కాలినడక మార్గంలో రద్దీకి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోల్లో భారీ సంఖ్యలో భక్తులు ఒకరి వెనుక ఒకరు అతి దగ్గరగా నిలబడి పొడవైన క్యూలలో వేచి ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది. భీంబలి, లించోలి ప్రాంతాల్లో పరిస్థితి మరీ క్లిష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ దారి ఇరుకుగా ఉండటం వల్ల రాకపోకలకు తరచుగా అంతరాయాలు కలుగుతున్నాయి. వృద్ధ భక్తులు, మహిళలు, చిన్న పిల్లలతో ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

### భద్రతపై భక్తులు ఆందోళన

మరోవైపు, కాలినడక మార్గంలో భద్రతా ఏర్పాట్లు ఆశించిన ప్రమాణాలకు అనుగుణంగా లేవని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లోనూ, లోతైన లోయలకు ఆనుకుని ఉన్న మార్గాల్లోనూ తగినంత బారికేడింగ్, భద్రతా మౌలిక సదుపాయాల కొరత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జనాభా నియంత్రణ, యాత్ర నిర్వహణ కోసం పోలీసులు, భద్రతా సిబ్బందిని తగినంతగా మోహరించలేదని ఆరోపిస్తున్నారు. యాత్రికుల భద్రతను నిర్ధారించడానికి, సున్నితమైన ప్రదేశాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించాలని, పటిష్ఠమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ట్రెక్కింగ్ మార్గం వెంబడి సమర్థవంతమైన జన నియంత్రణ యంత్రాంగాలను అమలు చేయాలని భక్తులు అధికారులను కోరారు. ప్రస్తుతం, కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో పెరుగుతున్న జనసందోహం, తరచుగా ఏర్పడుతున్న రద్దీ పరిస్థితులు భక్తులకు ఆందోళన కలిగిస్తున్నాయి. కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో యాత్రికుల భద్రతను నిర్ధారించడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసు సూపరింటెండెంట్ నిహారిక తోమర్ తెలిపారు. మార్గంలోని ఇరుకైన ప్రదేశాల్లో యాత్రికులు ఒకరి వెనుక ఒకరు వరుసలో నడవాలని సూచనలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తుంగనాథ్ ధామ్ వద్ద భక్తుల మధ్య ఘర్షణలు జరుగుతున్నట్లు చూపే వీడియోలు వైరల్ అవుతున్నాయని, ఈ సంఘటనలకు సంబంధించి తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

### రోడ్లపై ట్రాఫిక్ జామ్- భక్తుల ఇక్కట్లు

ఉత్తరాఖండ్‌లో ప్రస్తుతం చార్‌ధామ్ యాత్ర కొనసాగుతోంది. ఈ యాత్ర కోసం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ భారీ జనసందోహం ప్రభావం రోడ్లపై స్పష్టంగా కనిపిస్తోంది. చార్‌ధామ్ యాత్రా మార్గాల్లో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. దీంతో యాత్రికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ ట్రాఫిక్ చిక్కులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బద్రీనాథ్ ధామ్ యాత్రతో పాటు హేమకుండ్ సాహిబ్ యాత్ర కూడా ఇప్పుడు ప్రారంభమైంది. ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మరింత పెంచింది. గత నాలుగు రోజులుగా జోషీమఠ్- మార్వారీ రోడ్డు మార్గంలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో చార్‌ధామ్ యాత్రికులు, హేమకుండ్ సాహిబ్ వెళ్లే భక్తులు గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోయారు. చార్‌ధామ్ యాత్ర సందర్భంగా పెరిగిపోతున్న ఈ జనసమూహం, వాహనాల రద్దీ వల్ల ఏర్పడుతున్న నిరంతర ఒత్తిడి పోలీసులను, స్థానిక యంత్రాంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది.

# రాష్ట్రంలో కొత్త మార్గంలో హైస్పీడ్ రైలు కారిడార్

-మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్టు దూరం 236 కి.మీ ఉండగా ఇందుకు 790 హెక్టార్ల భూమి అవసరమవుతుందని గుర్తించారు. ఈ కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం ఈ దూరం 123 కి.మీ మేర ఉంటుంది. ఇదే విషయాన్ని నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల తెలిపింది.

**నాలుగు స్టేషన్లో రైళ్లు ఆగేలా ఏర్పాట్లు**

శంషాబాద్‌లో ప్రారంభమయ్యే ఈ హైస్పీడ రైలు ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్రంలో భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి ఈ నాలుగు ఏరియాలో బుల్లెట్ రైళ్లు ఆగేలా స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ సంస్థ ప్రతిపాదించింది. వీటిలో డ్రైపోర్ట్, వాడపల్లి, హాలియా స్టేషన్ల ప్రాంతాలన్నీ నల్గొండ జిల్లా పరిధిలోనే ఉన్నాయి. గతంలో భారత్ సిటీ, వాడపల్లి మార్గంలో చెన్నై హైస్పీడ్ కారిడార్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలం క్రితమే కోరింది. ఈ మేరకు కొత్త ఎలైన్‌మెంట్‌లో సర్వే చేస్తున్నట్లు సమాచారం.

**డ్రైపోర్ట్‌కు స్పెషల్ స్టేషన్**

హైదరాబాద్-చెన్నై ప్రాజెక్టులో డ్రైపోర్ట్ స్టేషన్ ప్రతిపాదించడం ఓ ప్రత్యేకత ఉంది. ఇది తెలంగాణకు సముద్ర తీరప్రాంతం లేకపోవడంతో ఈ స్టేషన్?న్ని ప్రత్యేకంగా సరకు రవాణా కోసం డ్రైపోర్టును ఏర్పాటు చేయాలన్న ప్రణాళికలున్నాయి. ఈ నేపథ్యంలోనే హైస్పీడ్? రైలు స్టేషన్?నూ ప్రతిపాదించారు. డ్రైపోర్టులో సముద్రతీరంలోని పోర్ట్? నుంచి జరిగే ఎగుమతులు, దిగుమతులు సరకులను నిల్వ చేయడం వంటివి అలాగే లోడింగ్? వంటి పనులు, కస్టమ్స్? క్లియరెన్స్?లు కూడా నిర్వహిస్తారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు, దిగుమతుల రవాణా మరింత వేగవంతంగా జరిగేందుకు వీలుగా డ్రైపోర్ట్? ప్రణాళికలపై ప్రభుత్వం కొంతకాలంగా దృష్టి సారించింది.

**చుట్టు పక్కల ఏమున్నాయంటే?**

ప్రతిపాదిత స్టేషన్లకు సమీపంలోని ప్రాంతాలు, రహదారుల గురించి నేషనల్? హైస్పీడ్? రైల్? కారిడార్? సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదకలో వివరాల ఇలా ఉన్నాయి.



డ్రైపోర్ట్? : ఎన్?హెచ్?-19కి 12 కి.మీ దూరం ఉంది. దానికి సమీప ప్రాంతం మాల్? 15 కి.మీలో ఉంటుంది.

హాలియా : స్టేట్? హైవే-167కి కి.మీ దూరం. ఈ స్టేషన్? హాలియా మండల కేంద్రానికి సుమారు 10 కి.మీ దూరంలో ఉంటుంది. దగ్గరి రైల్వేస్టేషన్? మిర్యాలగూడ 35 కి.మీ నల్గొండకు 55 కి.మీ దూరం ఉంది.

వాడపల్లి : స్టేట్? హైవే-167 కి 15 కి.మీ దూరంలో హాలియాకు 33, మిర్యాలగూడకు 60 కి.మీ దూరం ఉంటుంది.

హైస్పీడ్? రైల్వేకు కంట్రోల్ సెంటర్? ఇదే : విమానం దిగిన తర్వాత హైస్పీడ్? రైలు ఎక్కేందుకు వీలుగా శంషాబాద్? విమానాశ్రయం టెర్మినల్? ముందు భాగంగా హైస్పీడ్? రైల్వే స్టేషన్? ప్రతిపాదనలోకి వచ్చింది. అయితే ఇది భవిష్యత్తులో విమానాశ్రయం ముందు భాగంగా విస్తరణ జరుగుతుందని జీఎంఆర్? సంస్థ తెలిపింది. విమానం దిగాక హైస్పీడ్? రైల్వే స్టేషన్?కు చేరుకునేందుకు సుమారు 3 నుంచి 4 కి.మీ దూరం ప్రయాణించాల్సి ఉంది. దీనికోసం మోనో రైళ్లను వినియోగించేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇక్కడే ఈ రైళ్ల ఆపరేషనల్? కంట్రోల్? సెంటర్?ను, ప్రధాన మెయింటెన్స్? డిపోను ఏర్పాటు చేస్తామని ఎన్?హెచ్?ఆర్?సీఎల్? తెలంగాణ సర్కారుకి వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్? నుంచి బెంగళూరు, చెన్నై, పుణె వైపు ప్రతిపాదించిన మార్గాల్లో నడిచే హైస్పీడ్ రైళ్లకు కంట్రోల్? సెంటర్?గా కానుంది.

# ముష్కిన్ చెరువు మధ్యలో రోడ్డేశారు

హైదరాబాద్ నార్సింగి సమీపంలోని ముష్కిన్ చెరువులో రియల్టర్ల ఆక్రమణలో ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న తాత్కాలిక షెడ్లను ఖాళీ చేయాల్సిందిగా నెలరోజుల కిందటే ఆదేశించిన హైడ్రా చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. చెరువులోకి వరద నీరు రాకుండా కాలువను మూసేసి నిర్మాణ సంస్థలు ప్రహరీ నిర్మాణం చేశాయి. ముష్కిన్ చెరువు ఎఫ్?టీఎల్? పరిధి 52.20 ఎకరాలు కాగా కొందరు వ్యాపారులు చెత్తను వేరు చేసే యూనిట్లకు అద్దెకిచ్చి మురికికూపంగా మార్చారు. బఫర్ జోన్?తో కలిపి మొత్తం ముష్కిన్ చెరువు 62 ఎకరాలని హైడ్రా తేల్చగా వీటిలో తమ భూమి 18 ఎకరాలు ఉందని పయనీర్ సంస్థ అంటోంది. మరో 12 ఎకరాలు తమదని రైతులు అంటుండగా మరో 4.20 ఎకరాల్ని ఇతరుల క్లైమ్ చేసుకుంటున్నారు.



**34.21 ఎకరాలు కొట్టేసే యత్నం**

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పలగూడ - నార్సింగి గ్రామాల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులోని రూ.5,500 కోట్లు విలువైన కబ్జాలను తొలగించి భూమిచుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచ్?ఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కొట్టేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎస్?ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ అభివృద్ధి మాటున కబ్జాలకు ప్రయత్నం చేసింది.

గ్రామ రికార్డ్స్ ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు మిగతా అంతా పట్టా ల్యాండ్. అక్కడ ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదనే నిబంధనల్ని ఉల్లంఘించిన రియల్టర్లు పేదల పేరిట గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. రెండు నెలల నుంచి ఖాళీ చేయమని చెప్పి తగిన సమయం ఇచ్చిన హైడ్రా పేదలు గుడిసెలు ఖాళీ చేసి వెళ్లిపోవటంతో చెరువు ఎఫ్?టీఎల్? హద్దులు నిర్ధారించి హైడ్రా ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్ట తొలగించింది.

**హైడ్రా ముందస్తు చర్యలు**

మరోవైపు రానున్న వర్షాకాలంలో నగర ప్రజలు ఇబ్బందిపడకుండా హైడ్రా ముందస్తు చర్యలు చేపడుతోంది. వరద నీరు సాఫీగా సాగేలా పోలీసు, జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల, ఐఎండీ, యూబీడీ, జలమండలి అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. వరద కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరంగా జరగాలని అన్నారు. ఇందుకు హైడ్రా పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. జీహెచ్ ఎంసీ పరిధిలో మొత్తం 523 వాటర్ లాగింగ్ పాయింట్లు ఉండగా అందులో 105 వరకూ మేజర్, 157 మీడియం, 261 మైనర్?గా గుర్తించినట్లు వివరించారు. అక్కడ నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని రంగనాథ్ గుర్తుచేశారు.

**అన్ని శాఖలతో హైడ్రా సమన్వయం**

రహదారులపై నీరు నిలిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, గంటల తరబడి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. వర్షాకాలం ఆరంభం నాటికే సమస్యలు పరిష్కారం జరగాలని ఇందుకు ఆయా శాఖలు ఏ విధంగా ప్రయత్నిస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలతో హైడ్రా సమన్వయంగా పని చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెట్లు విరిగిపడి రహదారులపై ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ ఎంసీ యూబీడీ విభాగం ముందుగానే వాటిని గుర్తించి పరిష్కరించాలని కోరారు.

**ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా**

నగరంలో ఉన్న జలాశయాల్లో నీటి నిలువలను తగ్గించి ఉంచేలా ఇరిగేషన్ విభాగం చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే వరద నీరు సాఫీగా చెరువుల్లోకి చేరుతుందన్నారు. వరద నివారణ చర్యలు, అత్యవసర వ్యవస్థలపై విస్తృతంగా చర్చించారు. వర్షాకాలం తలెత్తే ట్రాఫిక్ సమస్యలను జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్‌తో పాటు ఆ విభాగం డీసీపీలు, ఏసీపీలు వివరించారు. పోలీసు స్టేషన్‌కు అనుసంధానంగా మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు అందుబాటులో ఉంచాలని కోరారు. గతేడాది నగరంలో తలెత్తే సమస్యలపై హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నాలాల విస్తరణ, పూడిక తీత పనులు జరిగిన తీరును తెలిపారు.

# తెలంగాణలోనూ త్వరలో 'కర్ణాటక' సీన్?

రాష్ట్ర మంత్రిమండలి పునర్? వ్యవస్థీకరణ జరుగుతుందన్న ప్రచారం ఊపందుకుంది. దీంతో కొందరు మంత్రుల్లో ఆందోళన మొదలైంది. కర్ణాటక రాజకీయ కార్యక్రమాలు పూర్తవగానే, తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి ప్రక్షాళనపై అధిష్ఠానం దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మంత్రుల శాఖలు ఎవరివి పోతాయో? ఎవరివి ఉంటాయో? తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జూన్ నెల 7వ తేదీకి రెండున్నర సంవత్సరాలు పూర్తి కానుంది. ఇప్పటి వరకు పూర్తి స్థాయి మంత్రిమండలి ఏర్పాటు కాలేదు. మరో రెండు మంత్రి పదవులు భర్తీ కావాల్సి ఉండగా, పూర్తి స్థాయిలో మంత్రిమండలి ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంశం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెండు మంత్రి పదవుల భర్తీ విషయంలో ఒకటి బీసీ సామాజిక వర్గానికి, మరొకటి రెడ్డి సామాజిక వర్గానికి దక్కే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఢిల్లీలో మంతనాలు**

బీసీ సామాజిక వర్గానికి మంత్రి పదవి దక్కినట్లయితే ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది. రెడ్డి సామాజిక వర్గానికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉండటంతో బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే రామ్మోహన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి ఢిల్లీ వెళ్లి అధిష్ఠానాన్ని కలిసి తమకు మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

**శాఖల్లో మార్పులు చేయాలని అధిష్ఠానం యోచన**

త్వరలోనే మంత్రిమండలి ప్రక్షాళన జరిగే అవకాశం ఉందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొట్టిపారేస్తున్నప్పటికీ, మంత్రుల శాఖల్లో మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మంత్రుల పనితీరుతో పాటు వారిపై వస్తున్న ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని కొందరి శాఖల్లో మార్పులు చేయాలని పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో అసెంబ్లీ స్పీకర్‌గా కొనసాగుతున్న ప్రసాద్ కుమార్ తనకు మంత్రి పదవి ఇచ్చి కేబినెట్‌లో చోటు కల్పించాలని కాంగ్రెస్ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఇదే సమయంలో మంత్రిమండలిలో కీలకంగా ఉన్న కొందరు తమ పదవులు నిలబెట్టుకోవడానికి అధిష్ఠానం చుట్టూ చక్కర్లు కొడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**పలు అంశాలపై ఆరా తీస్తున్న ప్రభుత్వం**

కొంతమంది మంత్రులు తమ శాఖల్లో పూర్తి స్థాయి పట్టు సాధించకపోయినా, ఇతర కార్యక్రమాల్లో చురుగ్గా కొనసాగుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఎవరెవరి పనితీరు ఎలా ఉంది? వారిపై వస్తున్న విమర్శల్లో వాస్తవం ఎంత? ఈ ప్రచారాన్ని ఎవరు నడిపిస్తున్నారు? అనే అంశాలపై ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాల సమతౌల్యం కోసం అవసరమైతే ఇద్దరు, ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికి, వారి స్థానంలో అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులకు అవకాశం కల్పించే పరిస్థితులు ఉన్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి.

మరికొందరికి శాఖల మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. దీంతో తమ పదవి పోతుందేమోనని కొందరు మంత్రులు, శాఖలు మారుతాయేమోనని మరికొందరు మంత్రులు ఆందోళనకు లోనవుతున్నారు. ఇప్పటికే కొంతమంది మంత్రులు తమ పదవులు నిలబెట్టుకునేందుకు, శాఖలు మారకుండా ఉండేందుకు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. మంత్రిమండలి ప్రక్షాళన జరిగినట్లయితే విస్తరణ కూడా జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తాం

-మొదటిపేజీ తరువాయి

గురించి ఎందుకు చెప్పడం లేదన్నారు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పామని అన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదని తెలిపారు. కేసీఆర్ మీద ఒట్టేసి తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలని కోరారు. గతంలోనూ హరీశ్‌రావు వైఎస్ఆర్ దగ్గరికి వెళ్లారని రేవంత్ ఆరోపించారు. హరీశ్‌రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తనకు తెలుసునని కానీ తాను చెప్పనని స్పష్టం చేశారు. పార్టీ మీటింగ్ వదిలేసి హరీశ్‌రావు ఢిల్లీకి ఎందుకు వెళ్లారో చెప్పాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేస్తాయనటంలో అనుమానమే లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

**వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తాం**

ప్రాథమిక ఆధారాలతో 2 కేసులు సీబీఐకి ఇచ్చామని, సీబీఐ దర్యాప్తు ఇంకా ఎందుకు జరగట్లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానని మరోసారి స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, తనది విజయవంతమైన కాంబినేషన్ అన్న రేవంత్?రెడ్డి.. తమ ఇద్దరి నేతృత్వంలో అన్ని ఎన్నికలు గెలిచామన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహేశ్‌గౌడ్‌కు మంచి పదవి రావొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**32 శాతం ధాన్యం మాత్రమే కేంద్రం కొంటోంది**

జవాబుపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీ సంస్థ అని సీఎం ఆరోపించారు. తెలంగాణలో 32 శాతం ధాన్యం మాత్రమే కేంద్రం కొంటోందని రేవంత్?రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవివాదాలను పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్తున్నారని, ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఆ రాష్ట్ర సీఎం ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదో చెప్పాలన్నారు.

**ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధి లేనితనం**

పోలవరం కోసం 7 మండలాలు ఇచ్చిన మోదీ.. తెలంగాణ కోసం తిరిగి ఇప్పించలేరా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేని తనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పువ్వాడ అజయ్ ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టలేదా.. కమ్మ సంఘానికి కేసీఆర్ 10 ఎకరాలు ఇవ్వలేదా.. అంటూ ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే తానేనని ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రలో తెలంగాణ వాళ్ల విగ్రహాల గురించి ఏపీలో పార్టీ పెట్టిన కేసీఆర్?ను అడగాలని సూచించారు. కేటీఆర్.. తారకరామరావు పేరు ఎందుకు మార్చుకోవడం లేదని నిలదీశారు. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవట్లేదని రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదని సీఎం రేవంత్?రెడ్డి పేర్కొన్నారు.

## యువతకు గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ వార్షిక ప్రణాళికతో 1,36,184 మంది గిరిజన యువతకు లబ్ధి చేకూర్చనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువవికాసం, ఆదిమ గిరిజనులకు జీవనోపాధి, గ్రామీణ రవాణా పథకం, గిరిజన రైతులకు యాంత్రీకరణ పథకం, క్యూర్ ప్రాంతంలో ఆటోల రెట్రోఫిటింగ్, సీఎంఎస్టీఈఐ, ఇందిరా సౌరగిరి జలవికాసం, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలుంటాయని వివరించారు.



కార్యాచరణ ఎలా ఉంటుందంటే? : -

రాజీవ్ యువవికాసం కింద 91,687 మందికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలి. దీనికోసం రూ.1225.79 కోట్లు కేటాయించారు. ఇందులో రాయితీ రూ.1000 కోట్లు, మిగతా రూ.225.79 కోట్లు బ్యాంకు రుణం.

క్యూర్ ఏరియాలో 7500 మంది లబ్ధిదారుల ఆటోలను 100 శాతం రాయితీతో రెట్రోఫిటింగ్ కింద విద్యుత్తు వాహనాలుగా మార్చుతారు. రూ.150 కోట్లతో ఈ పథకం అమలు అవుతుంది.

13,897 మందికి జీవనోపాధి పథకం అమలు అవుతుంది. మొత్తం వ్యయం రూ.521.24 కోట్లు. బ్యాంకు రుణం 311.24 కోట్లు. ఇందులో రాయితీ రూ.210 కోట్లు.

యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సీఎంఎస్టీఈఐ కింద 100 యూనిట్లు మంజూరు చేయనున్నారు. మొత్తం రూ.200 కోట్లతో పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో సబ్సిడీ రూ.50 కోట్లు, బ్యాంకు రుణం రూ.130 కోట్లు. లబ్ధిదారులు రూ.20 కోట్లు భరించాల్సి ఉంటుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యువత నైపుణ్యాభివృద్ధికి రూ.75 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో 13,000 మంది లబ్ధిదారులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు.

ఇందిరా జలవికాసం కింద 10,000 మంది లబ్ధిదారులకు రూ.600 కోట్ల ఖర్చుతో సోలార్ బోరుబావులతో పాటు పోడు భూములను సాగుయోగ్యంగా మార్చి నీటి వసతి కల్పిస్తున్నారు.

## తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు



-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్, జిల్లాలతో పాటు సిద్దిపేట, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో నేడు ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

**వచ్చే నెల ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం**

తెలంగాణ రాష్ట్రంలో శుక్రవారం 10 జిల్లాల్లో ఎండలు ఠారెత్తించింది. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో 46.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, పెద్దపల్లి జిల్లా రామగుండంలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాగా, తొమ్మిది జిల్లాల్లోని 46 మండలాల్లో వడగాలులు వీచాయి. ఎక్కువగా మంచిర్యాల జిల్లాలోని 9 మండలాల్లో నమోదయ్యాయి. కాగా కుమురం భీం ఆసిఫాబాద్ 8, పెద్దపల్లి 7, నిర్మల్ 6, మహబూబాబాద్ 3, ఖమ్మం 3, జగిత్యాల 5, సూర్యాపేట 3 ములుగు జిల్లాలోని 2 మండలాల్లో వడగాలులు నమోదయ్యాయి.

శనివారం నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం దక్షిణ, ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. జూన్? ఒకటో తేదీ అనంతరం ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వివరించింది.

**వడదెబ్బతో పలువురు మృతి**

తెలంగాణలో ఎండల తీవ్రత కొనసాగుతూ ఉండటంతో ప్రజలు ఉక్కపోతతో సతమతమవుతున్నారు. వివిధ జిల్లాల్లో శుక్రవారం వడదెబ్బతో 9 మంది మృతి చెందారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2, సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం దెగుల్‌వాడి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు సంగీత (36), సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో ఉపాధి హామీ కూలీ ఇంద్రసేనారెడ్డి (55), నిజామాబాద్ నగరంలో రాచకొండ రాజు (38) చనిపోయారు.


## సంపాదకీయం

# డేటా సెంటర్ల వెనుక రెండో కోణం

ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధ  మౌలిక సదుపాయాలు కూడా రహదార్లు, ఓడరేవుల వంటి వ్యూహాత్మక జాతీయ ఆస్తులుగా మారుతున్నాయి. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారతదేశంలోని డేటా సెంటర్లలో దాదాపు 7 లక్షల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను  మోహరించే అవకాశం ఉంది. ఇది దాదాపు 23 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాన్ని సృష్టిస్తుంది. దేశంలో ఎఐ స్వీకరణ, డేటా సెంటర్ల విస్తరణ అనేది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తెరిచింది. 2025 లో 1.6 గిగావాట్ల (జిడబ్ల్యు)గా ఉన్న భారత్ నిర్మిత డేటా సెంటర్ సామర్థ్యం, 2030 నాటికి దాదాపు 5 జిడబ్ల్యుకు చేరుకుంటుందని అంచనా. దీని వలన దాదాపు 25 బిలియన్ డాలర్ల మూలధన పెట్టుబడి అవసరమవుతుంది. 2024లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశపు ఎఐ మార్కెట్, 39 శాతం సమ్మేళన వార్షిక వృద్ధిరేటు (సిఎజిఆర్)తో 2032 నాటికి 131 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇతర అంచనాల ప్రకారం, కృత్రిమ మేధ భారత ఆర్థిక వ్యవస్థకు 2035 నాటికి 1.7 ట్రిలియన్ డాలర్లను జోడించగలదని ప్రభుత్వ అంచనా:  ప్రస్తుతం భారతదేశపు టెక్నాలజీ రంగంలో 60 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 2024లో ప్రారంభించిన 'ఇండియా ఎఐ మిషన్' కింద ఇప్పటికే సుమారు 38,231 జిపియులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ జిపియులు భారతీయ స్టార్టప్‌లు, అకాడమియాకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచబడుతున్నాయి. ఇది కొత్త రకాల ఉద్యోగాల సృష్టికి అలాగే దేశీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఎఐ యుగంలో జిపియులు పారిశ్రామిక యంత్రాలతో సమానంగా మారుతున్నాయి. పెద్దఎత్తున కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు లభ్యత కలిగిన దేశాలు ఎఐ మోడల్ డెవలప్‌మెంట్, డిఫెన్స్ టెక్నాలజీలు అలాగే ఎంటర్‌ప్రైజెస్, ఆటోమేషన్‌లో అసమాన ప్రయోజనాలను పొందగలవు. అదే సమయంలో, ప్రతి మౌలిక సదుపాయాల విస్తరణ వలే, ఎఐ డేటా సెంటర్లకు కూడా తీవ్రమైన సవాళ్లు ఉన్నాయి. ఎఐ డేటా సెంటర్లు చాలా ఎక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయి. 2030 నాటికి భారతదేశంలో డేటా సెంటర్ లోడ్ 1.2 జిడబ్ల్యు నుండి 4.5 జిడబ్ల్యుకు అవసరమవుతుందని, ఎఐ-డ్రివెన్ ఫెసిలిటీలు మాత్రమే సంవత్సరానికి అదనంగా 40 50 టెరావాట్-గంటల (టిడబ్ల్యుహెచ్) విద్యుత్తును వినియోగించగలవని అంచనా. డేటా సెంటర్లు 2030 నాటికి భారతదేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు 5 శాతాన్ని వినియోగిస్తాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 13.5 జిడబ్ల్యు వరకు ఎలక్ట్రిసిటీ డిమాండ్ ను చేరుకోవచ్చు. ప్రస్తుత ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌పై ఈ ఒత్తిడి, భారీ స్థాయి విద్యుత్ కోతలకు లేదా వోల్టేజ్ అస్థిరతకు కారణం కావచ్చు. డేటా సెంటర్లు అధిక ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి భారీ మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయి. 2024లో భారతదేశపు డేటా సెంటర్లు సుమారు 150 బిలియన్ లీటర్ల నీటిని వినియోగించుకున్నాయి. అలాగే 2030 నాటికి ఈ సంఖ్య 358 బిలియన్ లీటర్లకు దాదాపు రెట్టింపు లేదా మూడు రెట్లు అవుతుంది. ఒక్క డేటా సెంటర్ రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల నీటిని ఉపయోగించే అవకాశం ఉంది. ఇప్పటికే తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న భారతదేశంలో, ఇది స్థానిక జలాశయాలను మరింత దెబ్బతీస్తుంది. పెద్ద నగరాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతమై ఉండటం వలన ఈ నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. కార్బన్ ఉద్గారాలతోపాటు, ఇంకా పర్యావరణానికి ఇతర నష్టాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇ -వేస్ట్ ఉత్పత్తి చేసే దేశం. జిపియులు అలాగే ఎఐ హార్డ్‌వేర్ ర్యాపిడ్ రీప్లేస్‌మెంట్ ఎలక్ట్రానిక్ వేస్ట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అంతేకాకుండా, దక్షిణాసియాలో చాలా వరకు ఎఐ విస్తరణ దృశ్యాలు ఇప్పటికీ స్థిరత్వ పరిగణనలను పూర్తిగా విడిచిపెడుతున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని 20 శాతం డేటాను సృష్టిస్తుండగా, ప్రపంచంలోని డేటా సెంటర్లలో కేవలం 3 శాతం మాత్రమే ఇక్కడ ఉన్నాయి. ఇది పెద్ద వృద్ధి అవకాశాన్ని సూచిస్తుంది. కానీ భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు అవసరమవుతాయి. వాణిజ్య దృక్కోణం నుండి, ఇది లాభదాయకంగా కూడా ఉంటుంది. పెద్ద- స్థాయి జిపియు మోహరింపులు 25.5 శాతం నుండి 28 శాతం వరకు అంతర్గత రాబడి రేటును సృష్టించగలవు. ఇది పెట్టుబడిని ఆకర్షిస్తుంది. వచ్చే ఐదేళ్లలో దేశంలో డేటా సెంటర్ కెపాసిటీ సుమారు 1.6 జిడబ్ల్యు నుండి 5 జిడబ్ల్యుకు చేరుకోబోతోంది. ఇది పెట్టుబడిదారులు అలాగే టెక్నాలజీ సంస్థలకు ఒక సువర్ణ అవకాశం కూడా. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జాతీయ వార్తలు వార్తల వీడియోలు భారతదేశం తన డేటా సెంటర్ సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా తన కృత్రిమ మేధ లక్ష్యాలను సాధించాలనుకుంటోంది. ఇది అమలు చేయబడిన భారీ పెట్టుబడులు నిస్సందేహంగా ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేస్తాయి, సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపిస్తాయి. అయితే, దీని కోసం అధిక విద్యుత్, భారీ మొత్తంలో నీటి వినియోగం వల్ల కలిగే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవడం చాలా అవసరం. భారతదేశం 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ, ఎఐ వృద్ధి ఆ ఇంధన పునాదులను పరీక్షించనుంది. అదే విధంగా, తీవ్ర నీటి కొరత ఉన్న దేశంలో, సాంప్రదాయ జల శీతలీకరణ ప్రత్యామ్నాయాలు ఇకపై సాధ్యం కాకపోవచ్చు. అలాగే, నివేదికల ప్రకారం, ప్రస్తుతం రాష్ట్ర స్థాయి డేటా సెంటర్ విధానాలలో సస్టైనబిలిటీ ప్రొవిజన్లు చాలా తక్కువగా ఉన్నాయి. భారతదేశం విజయం సాధించాలంటే, ఈ అంతరాలను వెంటనే పూడ్చుకోవాలి.

# అరాచకమే విధానం

మన విద్యావిధానానికేమైంది? 'నీట్' పోటీ పరీక్ష ప్రశ్నపత్రాల లీక్‌తో మొదలై ఇప్పుడు సీబీఎస్‌ఈ జవాబుపత్రాల తప్పుడు మూల్యాంకనం బయటికొచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డీఎస్సీలో ప్రశ్నపత్రాలు లీకయ్యాయనీ, పోస్టుల్ని అమ్ముకున్నారనీ, అనర్హులకు దొంగ ర్యాంకులు పంచారనీ వెల్లడై ప్రభుత్వం అభాసుపాలవుతుండగానే, అక్కడ ఎస్సెస్సీ జవాబుపత్రాల మూల్యాంకనం పరమ అధ్వాన్నంగా సాగిందని బట్ట బయలైంది. 'నీట్'కు ఈసారి 22.79 లక్షలమంది పోటీపడ్డారు. వీరంతా అర్ధాకలితో మాడుతూ నెలల తరబడి పట్టణాల్లో, నగరాల్లో ఉండి కోచింగ్ సంస్థలకు వేలాది రూపాయలు అర్పించి చదువుకున్నవారు. కానీ ప్రశ్నపత్రాలు లీకై అదంతా వ్యర్థమైంది. పరీక్ష రద్దయ్యాక పలుచోట్ల నిరాశా నిస్పృహలతో అభ్యర్థులు ఆత్మహత్య చేసుకున్నారు. గత పన్నెండేళ్లలో 15 రాష్ట్రాల్లో 70 ప్రధాన లీక్‌లు చోటుచేసుకున్నాయని ఒక కథనం చెబుతోంది. అదే నిజమైతే ప్రశ్నపత్రాల వెల్లడి యాదృచ్ఛికంగా జరిగింది కాదు. దీనివెనక పెద్ద మాఫియానే ఉండొచ్చు. బట్టబయలైనప్పుడే సమస్య అందరికీ తెలుస్తోంది. నీట్ వివాదం సద్దుమణగకముందే సీబీఎస్‌ఈ వంతు వచ్చింది. ఈ ఏడాది పన్నెండో తరగతి పరీక్షలు 18 లక్షలమంది రాశారు. నిద్రాహారాలు మాని చదువుకున్న ఈ పిల్లల జవాబు పత్రాలు దిద్దటానికి 'హైటెక్' ఆలోచన చేసింది సంస్థ. ఆ పత్రాలను స్కాన్ చేసి వాటి డిజిటల్ ఫైళ్లను అప్‌లోడ్ చేసి మూల్యాంకనం చేసే విధానాన్ని అనుసరించింది. ఆన్ స్క్రీన్ మార్కింగ్(ఓఎస్ఎం) అనే ఈ విధానం గురించి తొలి పరీక్షకు పదిరోజుల ముందు పాఠశాలలకు చెప్పిందంటున్నారు. ఇలాంటి కొత్త విధానంపై పాఠశాల ప్రిన్సిపాళ్లకూ, విద్యార్థుల కూ అవగాహన కల్పించాలనీ, అభ్యంతరాలు వ్యక్తమైతే ప్రత్యామ్నాయం ఆలోచించాలనీ దానికి లేకపోయింది. తీరా ఈ నెల 13న ఫలితాలు వెలువడినప్పుడు లక్షలాదిమంది విద్యార్థులు నిర్ఘాంతపోయారు. 90 శాతం వరకూ మార్కులొస్తాయని నమ్మినవారి స్కోర్ అడ్డంగా పడిపోయింది. అప్పటికే హార్వర్డ్, బ్రౌన్, యేల్, కార్నెల్ వంటి ఉన్నత శ్రేణి విశ్వవిద్యాలయాల్లో సీట్లు లభించినవారు బావురుమన్నారు. ఈ అరకొర మార్కులతో కనీసం ఆ విశ్వవిద్యాలయాల గేట్లు తాకే అర్హత కూడా ఉండదు మరి! సీబీఎస్‌ఈలో నిరుడు ఉత్తీర్ణత శాతం 88.39 అయితే, ఈసారి 85.29 శాతానికి






పడిపోయింది. 90 శాతంపైగా మార్కులొచ్చినవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. బ్రిటిష్ వలసపాలకుల హయాంలో 1921లో అత్యున్నత విద్యాప్రమాణాల కోసం స్థాపించిన ఒక సంస్థ కాలక్రమంలో... అంటే 1962లో ఇప్పుడున్న రూపానికి మారింది. అక్కడ ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్ తెచ్చుకుంటే ప్రపంచంలో అత్యున్నత శ్రేణి విశ్వ విద్యాలయాలు రెడ్ కార్పెట్ పరిచేంత ప్రతిష్ఠను సీబీఎస్‌ఈ సంపాదించుకుంది. ఆ సంస్థ ఇప్పుడెంతగా భ్రష్టుపట్టిందంటే... పాఠశాలలు మొదలై మూణ్ణెల్లు గడిచి, ఒక యూనిట్ టెస్ట్ కూడా అయినాక, మెడమీద కత్తిపెట్టి త్రిభాషా సూత్రం పేరిట హిందీ లేదా సంస్కృతం నేర్చుకుతీరాలని శాసిస్తోంది. అందుకోసం పాఠ్యపుస్తకం కూడా లేదంటే... ఆరో తరగతి పుస్తకం చదవాలంటోంది. పైగా ఆ మార్కుల్ని పట్టించుకోబోనని అభయమిస్తోంది. ఇంతకన్నా అరాచకం ఉంటుందా అని అందరూ అనుకునేలోగానే ఈ ముదనష్టపు మూల్యాంకనం వెల్లడైంది. డీఎస్సీ నిర్వాకం బయటపడ్డాక, అంతా సవ్యంగానే ఉందంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దబాయిస్తున్న తరుణంలోనే తాజాగా టెన్త్ మూల్యాంకనం అడ్డదిడ్డంగా సాగిన వైనం బయటపడింది. విద్యార్థులు రాసిన కొన్ని జవాబుల్ని పట్టించుకోకపోవటం, దిద్దినా ఆ మార్కుల్ని పరిగణించకపోవటం వంటి చిత్రాలు చోటుచేసు కున్నాయి. తెలివైన విద్యార్థులు అనుమానం వచ్చి రీవెరిఫికేషన్, రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తులు చేశాక ఇదంతా బయటికొచ్చింది. పాలన గాలికొదిలిన చోట ఇలాంటి అరాచకాలు జరగటంలో ఆశ్చర్యమేమీ లేదుగానీ...'నీట్' నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)కు ఏమైంది? సీబీఎస్‌ఈ ఎలా ధ్వంసమైంది? పాలకులు జవాబుదారీ తనంతో వ్యవహరించటం, జరిగే తప్పులకు నైతిక బాధ్యత తీసుకోవటం తప్పనిసర య్యేలా ప్రజలు ఒత్తిళ్లు తెస్తేనే ఈ దుఃస్థితి మారుతుంది. అప్పుడే ఇతర వ్యవస్థలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తాయి. లేకుంటే అవి కూడా చోద్యం చూస్తుంటాయి.

# మోదీని రాహుల్ జయించగలడా?

గత సార్వత్రక ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకు యువ కాంగ్రెస్ శాసనసభ్యుడు ఒకరు నాకు తటస్థించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీకి ఐదు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. నేను ఇవ్వగల సలహా ఒక్కటే ఉన్నదని చెప్పాను: వయనాడ్ నుంచి లోక్‌సభకు ప్రియాంకగాంధీ పోటీ చేయకూడదు. నా యీ సలహాను నిర్లక్ష్యం చేస్తారని నిశ్చితంగా చెప్పగలను అని ముక్తాయించాను.

రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఆయన నాయకత్వం పట్ల విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా భాసించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ జమీగా అయిపోవడంతో భారత్ జోడో యాత్ర సత్ఫలితాలు వ్యర్థమైపోయాయి. ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక వాగాడంబరం ప్రదర్శించారు. 2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను ప్రధానమంత్రి కాబోయే వ్యక్తి అని కీర్తించడం ప్రారంభించారు. దేశ రాజధాని న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనతో ఏకీభవించారు. రెండు సంవత్సరాల తరువాత వెనుతిరిగి చూస్తే వారి ఆనందోత్సాహాలు తొందరపాటుతో కూడుకున్నవని అనిపిస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒకే ఒక్క రాష్ట్రం-- కేరళ--లో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్, హర్యానాలో బీజేపీ స్వతస్సిద్ధ పాలకపక్షంగా భాసిల్లుతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేకపోతున్నారు. 2008లో కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆయన లాంఛనంగా చేపట్టినప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శాసనసభ్యుల సంఖ్య 1204 నుంచి ఇప్పుడు 676కి పడిపోయింది. రాహుల్‌గాంధీని స్వయంగా కలిసి మాటా మంతీ జరిపాను. ఆయనతో నేను ఉత్తర ప్రత్యుత్తరాలూ సాగించాను. జవహర్‌లాల్ నెహ్రూ మునిమనవడు సద్వర్తనుడు, సందేహం లేదు. ఈ కొద్ది పాటి పరిచయం కూడా లేకపోయినప్పటికీ ఆయన పట్ల నాకు అపార సానుభూతి ఉండేది. ఆయన లోనైన వ్యక్తిగత విషాదాలే ఆ సానుభూతిని కలిగించాయి. యాభై ఐదు సంవత్సరాల వయసులో ఉన్న రాహుల్ తన తల్లి సంకల్పసాధనకు ఒక సాధనంగా మిగిలిపోయాడు. సోనియాగాంధీ ఆదేశం మేరకే ఆయన రాజకీయాలలో ప్రవేశించారనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. ఆమె చెప్పిన విధంగానే కాంగ్రెస్‌కు సారథ్యం వహిస్తున్నారు. అయితే మన గణతంత్ర రాజ్యం మౌలిక విలువలు, మనుగడ ప్రమాదంలో పడిన ప్రస్తుత సందర్భంలో ప్రజాచర్చ మారాలి. అది స్పష్టంగా, కఠినంగానే కాకుండా క్రూరంగా కూడా జరగాలి. రాహుల్‌గాంధీ మంచి మనిషి, ఉత్తమ భారతీయుడే. అయితే బీజేపీ విద్వేషపాలనను అంతమొందించేందుకు ఆరాటపడుతున్నవారు తమ ప్రధాన ఆశాజ్యోతిగా రాహుల్‌ను చూడడాన్ని మానుకోవడం మంచిది. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీకి భావి సవాల్‌దారు అయిన రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు కొరవడ్డాయి. ఎన్నికల సంఘం పక్షపాత కార్యసరళి లాంటి సమస్యపై కూడా ఆయన నిర్విరామంగా పోరాడలేదు. 'ఓటు చోరీ'పై ఒకరోజు విలేఖర్ల సమావేశంలో పాల్గొని, మరుసటి రోజే యూరోప్ లేదా లాటిన్ అమెరికాకు వెళ్లిపోవడాన్నే దేశ ప్రజలు చూశారు. తన 22 ఏళ్ల రాజకీయ జీవితంలో భారత్ జోడో యాత్ర చేసిన కొద్ది నెలలు మాత్రమే ప్రజాసమస్యలపై ఆయన తదేక దీక్షతో శ్రద్ధ చూపడం జరిగింది. బీజేపీ నాయకులు అటువంటి దీక్షతో 365 రోజులూ రేయింబవళ్లు




పనిచేస్తుంటారు. ఈ రోజుల్లో ఆయన తన రాజకీయ కార్యకలాపాలను చాలావరకు సామాజిక మాధ్యమాల ద్వారా నిర్వహిస్తున్నారు. ఆయన పోస్ట్‌లకు వెన్వెంటనే లైక్‌లు వెల్లువెత్తుతాయి. అయితే ఆయన వ్యాఖ్యలు 24 గంటలలోపే పూర్తిగా విస్మృతమయిపో తున్నాయి! 2004లో లోక్‌సభ సభ్యుడుగా ఎన్నికవక ముందు రాహుల్ ఎక్కడైనా ఏదైనా ఉద్యోగం చేశారా లేదా అన్నది ఎవరికీ తెలియదు. యూపీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో మంత్రిపదవిని చేపట్టేందుకు ఆయన అంగీకరించలేదు. మరి ఆయన ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు ఎందుకు విశ్వసించాలి? గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని చేతకానితనం రాహుల్‌కు ఉన్నది. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధానమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని రాహుల్ కొనసాగిస్తున్నాడు. సందర్భవశాత్తు చాలా మంది పట్టించుకోని ఒక వాస్తవాన్ని చెప్పవలసి ఉన్నది: అధికారం వంశపారంపర్య హక్కు కాదనే విషయాన్ని ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. అసోంలో తరుణ్ గొగోయ్ కుమారుడు కాంగ్రెస్ ప్రచారానికి నాయకత్వం వహించడం బీజేపీ విజయానికి దోహదం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ తన మేనల్లుడు అభిషేక్‌కు అగ్రప్రాధాన్యమివ్వడం ఆమెకే నష్టదాయకమైనది. తమిళనాడులో స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని అందలాలు ఎక్కించడం విజయ్ విజయానికి విశేషంగా తోడ్పడింది. కేరళలో పినరయి విజయన్ తన అల్లుడిని ప్రమోట్ చేయడం కాంగ్రెస్ విజయానికి సహాయపడింది. ఆయా పార్టీల జయాపజయాలకు ఇంకా చాలా కారణాలు ఉన్నప్పటికీ వంశపారంపర్య రాజకీయాలకు ప్రజల తిరస్కృతి వాటిలో మరింత ముఖ్యమైనది. కాంగ్రెస్ పార్టీ ప్రథమ కుటుంబంపై ఈ విమర్శలు, కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఏ విధంగాను సమర్థించడం కానే కాదు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలు, ప్రజా వ్యవస్థలను ఎలా నిస్సారం చేస్తోందో, మీడియాను ఎలా బెదిరిస్తూ వస్తోందో, న్యాయవ్యవస్థను ఎలా లొంగదీసుకున్నదో, ప్రజాస్వామ్య ప్రక్రియలను ఎలా బలహీనపరుస్తోందో, మైనారిటీలను ఎంత నిర్దాక్షిణ్యంగా అణచివేస్తోందో, అనుసరిస్తున్న విదేశీ విధానం ఎంత లోపభూయిష్టమైనదో, వైజ్ఞానిక పరిశోధనలకు వాటిల్లుతోన్న నష్టాన్ని ఆశ్రిత పెట్టుబడిదారులకు ఎలా లబ్ధి చేకూర్చుతున్నదీ, మన అడవులు, నేలలు, జలవనరులను ఎలా ధ్వంసం చేస్తుందో నేను ఎప్పటికప్పుడు సవివరంగా వ్యాఖ్యానిస్తూ వస్తున్నాను. మే 2014 నుంచి మన గణతంత్ర రాజ్యం ఇలా భ్రష్టమవుతుండడానికి ప్రధాన కారకులు నరేంద్ర మోదీ, అమిత్ షా, వారి ఆధ్వర్యంలోని బీజేపీ. ఈ నాయక ద్వయం అధికారాన్ని స్వాధీనం చేసుకుని సుస్థిరం చేసుకోవడంలో ఉద్దేశపూర్వకంగానో, అనుద్దేశపూర్వకంగానో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ వారి విధేయులు ఆ ఉభయులకూ సహాయపడుతున్నారనే వింత వాస్తవం ఇప్పుడు స్పష్టంగా కనపడుతున్నది. మన భారత్ భవిష్యత్తేమిటి? నేనేమీ నిరుత్సాహపడడం లేదు. నిరాశాపూరిత వ్యాఖ్యతో నేను ఈ వ్యాసాన్ని ముగించబోవడం లేదు. నిజమే, మోదీ నాయకత్వంలో బీజేపీ ఇప్పుడు ఒక అజేయ శక్తిగా విలసిల్లుతున్నది. ఆ మాటకొస్తే హంగరీలో విక్టర్ ఓర్బాన్, ఆయన నాయకత్వంలోని ఫిడెజ్ దశాబ్దాల పాటు రాజ్యమేలలేదూ? చివరకు ఏమయింది? ఎవరికీ అంతగా తెలియని పీటర్ మాగ్యార్, ఆయన నాయకత్వంలోని టిస్జా పార్టీ ఓర్బాన్‌ను పదవీచ్యుతుణ్ణి చేశాయి. కొమ్ములు తిరిగిన రాజకీయ నాయకులు, సువ్యవస్థిత ప్రతిపక్షాలు సాధించలేనిదానిని మాగ్యార్ సాధించారు. ఇతర విపక్ష నేతలకు సంస్థాగత సాధనాలు రాజకీయ వేదికలు ఉన్నప్పటికీ మాగ్యార్ దేశవ్యాప్తంగా, ప్రత్యేకించి చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నిర్విరామంగా పర్యటిస్తూ సామాన్య ప్రజలను సమీకరించి, సమైక్యపరిచి అంతిమ విజయాన్ని సాధించారు. పీటర్ మాగ్యార్ లాగా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ తామెదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులను ధిక్కరించి కదనశంఖం పూరిస్తారని ఆశించగలమా? 2029 సార్వత్రక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ దేశంలో రాజకీయ చర్చలు ముస్లిం విద్వేష రాజకీయాల నుంచి ఆర్థిక వాస్తవాల వైపు తప్పక మళ్లుతాయి. ఆ విద్వేష రాజకీయాలు జీవన వ్యయాలను తగ్గించవని, గౌరవప్రదమైన ఉపాధిని కల్పించబోవని, తమ పిల్లలకు మంచి భవిష్యత్‌ను ఇవ్వబోవనే సత్యాన్ని మరింత మంది హిందువులు తప్పక గుర్తిస్తారు. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం ఇప్పటికే ఆ సత్యాన్ని ఘోషించలేదూ? అధికార పార్టీ అసత్య ప్రచారాలను యువ భారతీయులు ఇంకెంత మాత్రం విశ్వసించడం లేదని 'బొద్దింకల' ఉద్యమం నిరూపించింది. మోదీ సర్కార్ పాలన పట్ల ప్రజల అసంతృప్తి మరింత తీవ్రమయినప్పుడు దానిని ఒక ప్రభావశీల రాజకీయ శక్తిగా పరిణమింపచేసేది ఎవరు? ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు జాతి ఆర్థిక, సామాజిక పునరుజ్జీవానికి నిర్మాణాత్మక కార్యక్రమాల ను దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నివేదించగల నాయకుడు లేదా నాయకులు ఎవరు? జవహర్‌లాల్ నెహ్రూ ముని మనవడు లేదా ముని మనవరాలు గానీ లేదా వారిరువురు గానీ అటువంటి ఉత్తేజకర రాజకీయ చైతన్యాన్ని పురిగొల్పడం అసంభవంగా కనిపిస్తోంది. ఎన్నికల రాజకీయాలలో వారి గత రికార్డే ఈ అభిప్రాయానికి తావిచ్చింది.

# కోట్యాతండా గ్రామ పంచాయతీలో కార్డెన్ సెర్చ్..

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్..

ప్రజల సంక్షేమం,రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషి..

నేర రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..

మద్య తాగి వాహనాలు అతివేగంగా,అజాగ్రత్తగా నడుపొద్దు..

గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలి..

మరిపెడ సిఐ పవన్ కుమార్








**మరిపెడ,మే30(సూర్యరేఖ)** శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మరిపెడ సిఐ ఎల్.పవన్ కుమార్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోట్యాతండా గ్రామ పంచాయితీ పరిధిలోని చౌలతండా,జాల్ తండా,ఆర్లగడ్డ తండాల్లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 5గంటల నుంచే 25మంది పోలీసు సిబ్బంది కోటియా తండాగ్రామ పంచాయితీలో సుమారు 7గంటల వరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించి ప్రతి ఇంటిని తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా 50లీటర్ల సారా,4క్వింటాళ్ల బెల్లం,50కిలోల పట్టికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అలాగే సారా తయారీ కోసం సిద్ధం చేసిన సుమారు 1000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు .అదేవిధంగా సరైన పత్రాలు లేని 10ద్విచక్ర వాహనాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐ పవన్ కుమార్ మాట్లాడుతూ...ప్రజలల్లో చట్టబద్ధమైన జీవితం పట్ల అవగాహన కల్పించడం,అసాంఘీక,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిని హెచ్చరించడం కోసం ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు .ప్రజల సంక్షేమం,రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో యువత గంజాయి,మద్యం,గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్య తాగి వాహనాలు అతివేగంగా,అజాగ్రత్తగా నడపవద్ద న్నారు.వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని,డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరిగితే జరిమానతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో మరిపెడ ఎస్‌హెచ్‌ఓగం డ్రాతి సతీష్,చిన్నగూడూరు ఎస్ఐ కుశ్ కుమార్‌తో పాటు 25మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం కూడా అమ్ముడవుతుందా.?

**కొల్చారం,మే30(సూర్యరేఖ)** న్యాయం ముందు అందరూ సమానమే"అని మన రాజ్యాంగం చెబుతుంది.కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే ఈ మాటలు కేవలం పుస్తకాలకే పరిమితమైపోయాయని అనిపిస్తోంది.నేటి సమాజంలో డబ్బున్నవారికి ఒక రకం న్యాయం, డబ్బులేని పేదవారికి మరో రకం న్యాయం జరుగుతోందనే భావన ప్రజల్లో బలంగా పెరుగుతోంది. పేదవాడు అన్యాయం జరిగితే ముందుగా పోలీస్ స్టేషన్ ద్వారం వెలాతాడు.అక్కడే అతని సమస్యలు మొదలవుతాయి.సరైన స్పందన లేకపోవడం, ప్రభావవంతుల ఒత్తిళ్లు,కేసులు నమోదు కాకపోవడం వంటి సమస్యలు అతనిని నిస్సహాయుడిని చేస్తాయి.అదే కేసులో డబ్బున్నవాడు ఉంటే మాత్రం వెంటనే చర్యలు తీసుకుంటారు.ఇది న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. కోర్టుల విషయానికి వస్తే పరిస్థితి ఇంకా క్లిష్టంగా ఉంటుంది.కేసులు సంవత్సరాల తరబడిసాగుతాయి.న్యాయం కోసం పేదవాడు తన సంపాదన అంతా ఖర్చు చేస్తూ చివరకు అలసిపోతాడు.కానీ ధనవంతుడు మాత్రం మంచి న్యాయవాదులను నియమించుకుని,వ్యవస్థలో ఉన్న లుపోల్స్ ను ఉపయోగించుకుని తనకు అనుకూలంగా తీర్పులు పొందగలుగుతున్నాడు. ఇలాంటి పరిస్థితులు ప్రజాస్వామ్యానికి పెద్ద ముప్పు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో న్యాయం సమానంగా అందకపోతే అది ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుంది. పేదవాడు న్యాయం దొరకదనే భావనతో మౌనంగా ఉంటే,అది సమాజంలో అసమానతలను మరింత పెంచుతుంది.ఈ సమస్యకు పరిష్కారం కోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి.పోలీస్ వ్యవస్థలో పారదర్శకత పెరగాలి.కోర్టులలో వేగవంతమైన విచారణలు జరగాలి.పేదవారికి ఉచిత న్యాయసహాయం మరింత బలోపేతం చేయాలి.ముఖ్యంగా "డబ్బు ఉన్నవారికి మాత్రమే న్యాయం"అనే భావనను పూర్తిగా తొలగించాలి. చివరగా,న్యాయం అనేది ఒక హక్కు-అది ధనికుడి ప్రత్యేక హక్కు కాదు.పేదవాడి గళం కూడా వినిపించే రోజే నిజమైన ప్రజాస్వామ్యం సాకారం అవుతుంది




## పార్కు స్థలాల పరిరక్షణకు చర్యలు..

లేఅవుట్ పార్కుల అభివృద్ధికి ప్రణాళిక

అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి



**రాజేంద్రనగర్,,మే30(సూర్యరేఖ)** ప్రజా ప్రయోజనార్థం వదిలిన భూములు, పార్కు స్థలాల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు.శనివారం ఉదయం హైదర్ గూడ డివిజన్ పరిధిలోని సోమిరెడ్డినగర్,లక్ష్మీరామ్ హరన్ అపార్ట్మెంట్ తదితర ప్రాంతాలలో డిప్యూటీ కమిషనర్ పర్యటించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ...అత్తాపూర్ సర్కిల్ పరిధిలో పబ్లిక్ పార్కుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్టు కమిషనర్ వెల్లడించారు.ఆయా కాలనీలు,బస్తీల లేఔట్ల మధ్య పార్కుల కోసం కేటాయించిన స్థలాలను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అపార్ట్మెంట్ల,బస్తీల మధ్య ఉన్న పార్కు స్థలాలను పరిశీలించారు.మెయిన్ రోడ్లు,ప్రధాన కాలనీలలో ఉన్న పబ్లిక్ పార్కుల మాదిరిగానే ఆయా హుడా లేఔట్ల మధ్య వదిలిన పార్కు స్థలాలను అభివృద్ధి చేయడంపై తాము దృష్టి సారిస్తున్నామని ఆయన స్థానికులకు తెలిపారు.తమ ప్రయత్నంలో భాగస్తులు కావాలని,అభివృద్ధికితమతో కలిసి రావాలని డిప్యూటీ కమిషనర్ ప్రజలను కోరారు. పార్కు స్థలాలను ప్రైవేట్ అవసరాలకు వాడుకున్న, చెత్త వేసిన,కబ్జా చేయడానికి ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేదల సొంతింటి కల సాకారమే ప్రజాప్రభుత్వ లక్ష్యం..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి..

కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి

నీలికుర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన..



**మరిపెడ,మే30(సూర్యరేఖ)** పేదల సొతింటి కల నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను సర్పంచ్ తొట్టి గౌతంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,పనుల నాణ్యత,నిర్మాణ దశలు,ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై ఆరా తీశారు. లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు,అవసరమైన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత లబ్ధిదారులకు సూచించారు.ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో నీలికుర్తి గ్రామ సర్పంచ్ తొట్టి గౌతం,స్థానిక కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ మేస్త్రి ఊడల కృష్ణకు వడదెబ్బ..

పరామర్శించిన పురపాలక సంఘ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,కమిషనర్ రాజశేఖర్





**ఖమ్మం,మే30(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపల్ పరిధిలో ఊడల కృష్ణ శానిటేషన్ మేస్త్రిగా విధులు నిర్వహిస్తూ శనివారం వడదెబ్బ తగిలి కళ్ళు తిరిగి కింద పడిపోయాడు. వెంటనే తోటి కార్మికులు గ్రహించి ఆసుపత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి హాస్పటల్ డాక్టర్లను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి,కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్,తదితరులు పరామర్శించారు.

## ఘనంగా వేద్ ప్రకాష్ జీ జోషి దంపతుల వివాహ వార్షిక మహోత్సవ వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్,మే30(సూర్యరేఖ)** రాణి సత్యమందిర్ లో విప్ర సేవా సంఘం మాజీ అధ్యక్షుడు వేద్ ప్రకాష్ జీ జోషి దంపతుల వివాహ వార్షిక మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీపరశురామ సేవా మండల్ వ్యవస్థాపక అధ్యక్షులు నవరతన్ ఇండోరియా, లలితా ఇండోరియా బృందం పాల్గొని సత్కరించి అవధులు లేని ప్రేమానురాగాలతో మీ వైవాహిక జీవితం ఆనందంగా సాగిపోవాలని కోరుకుంటూ హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియ మాట్లాడుతూ...సంసారం అంటే కలిసి ఉండటమే కాదు కష్టాలే వచ్చినా,కన్నీరే వచ్చినా,ఒకరికి ఒకరు అర్థం చేసుకొని చివరి వరకు తోడు వీడ కుండా ఉండటం అన్నారు.మీరు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో నవ్వుతూ ఉండాలని..మనస్ఫూర్తిగా కోరుకుంట దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్ జోషి,దేవేష్ జోషి,రామేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ సి.వి.ఆనంద్ ను ఘనంగా సత్కరించిన రాజారాం నాగరాజు




**నాంపల్లి,హైదరాబాద్,మే30(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సి.వి.ఆనంద్ ని భారతీయ జనతా పార్టీ నాయకులు రాజారాం నాగరాజు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాజారాం నాగరాజు మాట్లాడుతూ...విధి నిర్వహణలో నిబద్ధత గల అధికారిగా సి.వి.ఆనంద్ పోలీస్ శాఖలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారి నాయకత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని ఆశిస్తున్నానని అన్నారు.

## ఎస్ఐ గండ్రాతి సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

మూలమద్రితండా సర్పంచ్ భూక్యజానకీ రాములు నాయక్..




**మరిపెడ,మే30(సూర్యరేఖ)** మరిపెడ ఎస్ఐ గండ్రాతి సతీష్‌ను మరిపెడ మండలం మూలమద్రితండా సర్పంచ్ భూక్యజానకీ రాములు నాయక్ శనివారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సన్మానిం చి,విధి నిర్వహణలో ఆయన చూపుతున్న అంకితభావాన్ని అభినందించారు.గ్రామాభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖతో సమన్వయంతో పని చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.ప్రజల సహకారంతో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎస్ఐ సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్య కిషన్,మండల కాంగ్రెస్ నాయకులు భూక్యవెంకన్న నాయక్, వీరన్ననాయక్,బానోత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డలో నూతన సీవరేజ్ పైప్ లైన్ వేయిస్తా..





ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మే30(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్ లోని లైబ్రరీ ఎదురుగా ఉన్న తిరుపతిగల్లీలో నూతన రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా బీరప్పగడ్డ బస్తీ వాసులు నూతన రోడ్డుతో పాటు బాగా పాడైపోయిన సివరేజ్ పైప్ లైన్ ని కూడా మార్చి నూతన పైప్ లైన్ వేయాల్సిందిగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,లకు తెలపడం జరిగింది.బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వెంటనే బస్తీ వాసులని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసానికి తీసుకువెళ్లి నూతన సేవరేజ్ పైప్ లైన్ వేయించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే నూతన సివరేజ్ పైప్ లైన్ వేయాల్సిందిగా వారిని కోరడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ వారం రోజుల్లో నూతన సీవరేజ్ పైప్ లైన్ వేయించుటకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.చెప్పిన వెంటనే స్పందించి నూతన డ్రైనేజీ పైప్ లైన్ వేయించుటకు ప్రత్యేక చొరవ తీసుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలకు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, వంజరి నర్సింగరావు,కావాలి తిరుపతి యాదవ్,శ్రీనివాస్ యాదవ్,ప్రవీణ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,భాస్కర్ ముదిరాజ్, మహేశ్వరి,సుగుణమ్మ,ఉమా,పద్మ,సువర్ణ తిరుపతమ్మ మరియు బస్తీ వాసలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి..







తాండాల అభివృద్ధికి కేసీఆర్ కృషి మరువలేనిది..
మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మాదేవేందర్ రెడ్డి

**నిజాంపేట,మే30(సూర్యరేఖ)** మండలంలోని బచ్చురాజ్‌పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన సేవాలాల్ మహారాజ్,దుర్గాభవాని అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వేడుకల్లో భాగంగా గిరిజన మహిళలు నిర్వహించిన సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యాల్లో పాల్గొని సందడి చేశారు.నృత్య ప్రదర్శనకు గ్రామస్థులు,యువత హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అనంతరం సేవాలాల్ మహారాజ్,దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు ఆనందంగా ఉండాలని,వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.తాండాలను గ్రామపంచాయతీలుగా మార్చి స్వయం పాలనకు అవకాశం కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని తెలిపారు.రానున్న రోజుల్లో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మా దేవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు,సుధాకర్ రెడ్డి,నందిగామ,నిజాంపేట పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి,నిజాంపేట,రజక్ పల్లి నస్కల్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, వెంకటేష్,దుర్గయ్య,మాజీ ఎంపీపీ సంపత్, మండల కో-ఆప్షన్ మాజీ సభ్యులు అబ్దుల్ అజీజ్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బజారు రంజిత్ గౌడ్,మాజీ సర్పంచ్ గోపరి నరసింహులు,మాజీ ఎంపిటిసి పున్న వెంకటస్వామి,బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్,లచ్చపేట రాములు, వెంకటేశం,నరేందర్ నాయక్,శివలింగం,నగేష్, మంగ్యానాయక్, లక్ష్మీనరసింహులు,కొమురయ్య బండారి తిరుమల్,రాజుగౌడ్,తదితరులు పాల్గొన్నారు

## బాల్కసుమన్ అరెస్ట్ అప్రజాస్వామికం..

ప్రభుత్వ కక్షసాధింపు చర్య..
ఆసంపెల్లి సంపత్ కుమార్




**చెన్నూర్,మే30(సూర్యరేఖ)** బీఆర్ఎస్ నాయకుడు బాల్కసుమన్‌ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని,ఇది రాజకీయ కక్షసాధింపులో భాగమేనని బీఆర్ఎస్ పార్టీ సామాజిక మాధ్యమాల కోటపల్లి మండల అధ్యక్షుడు ఆసంపెల్లి సంపత్ కుమార్ ఆరోపించారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... దళిత నాయకుడు,బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా ప్రజాసమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే బాల్కసుమన్‌పై చర్యలు తీసుకున్నారని విమర్శించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గతంలో చేసిన వ్యాఖ్యలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం, ప్రతిపక్ష నాయకులకు మరో న్యాయం అమలు చేయడం సరికాదని పేర్కొన్నారు.రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు,మొక్కజొన్నలను సకాలంలో కొనుగోలు చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. బాల్క సుమన్ అరెస్ట్ పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యేనని, ప్రజాస్వామ్య విలువలను ప్రభుత్వం కాలరాస్తోందని ఆసంపెల్లి సంపత్ కుమార్ మండిపడ్డారు.

## జగదాంబ సేవలాల్ ఆలయ ద్వితీయ వార్షికోత్సవలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి



**నిజాంపేట,మే30 (సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చు రాజుపల్లి గ్రామంలో శనివారం జగదాంబ సేవలాల్ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జగదాంబ సేవలల్ మహారాజ్ కళ్యాణ మహోత్సవాన్ని తాండావాసులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి,హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం నిర్వాహకులు ఆయన శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పల్లెలలో ఆలయాలు ఏర్పాటు చేసుకుని గ్రామస్తులంతా ఒకే చోట చేరుకొని ఆ భగవంతుని ప్రార్థించుకోవడం సంతోషకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల గ్రామంలో ఒక ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని గ్రామస్తులంతా భక్తి మార్గంలో పయనించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.ఆ జగదాంబ సేవలాల్ మహారాజ్ దయవల్ల మండల ప్రజలు రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగరాజు,యూత్ అధ్యక్షులు మావరం రాజు,రాజు నాయక్,గోపరి నర్సింలు,నరేందర్ నాయక్, విట్టల్ నాయక్,రెడ్డిశెట్టి రవీందర్,వినయ్,నగేష్ ఎల్లం యాదవ్, దుర్గయ్య ,భరణి గౌడ్,మాధవరెడ్డి,మండల ముఖ్యనాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల..

**కామారెడ్డి,మే30(సూర్యరేఖ)** తెలంగాణ ఆదర్శపాఠశాల సదాశివనగర్ లో ఆరవ తరగతిలో ప్రవేశం పొందడానికి ఏప్రిల్ 19,2026న పరీక్ష నిర్వహించడం జరిగింది.ఆ పరీక్షలో మంచి ప్రతిభ చూపి ఎంపికైన విద్యార్థులు జాబితాను విడుదల చేయడమైనది ఎంపికైన విద్యార్థులు జాబితా పాఠశాల నోటీసు బోర్డుపై అతికించడం జరిగింది ఎంపికైన విద్యార్థులు తమ ఒరిజినల్ పత్రాలను,బదిలీ సర్టిఫికెట్,ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదివిన బోనఫైడ్,కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, విద్యార్థి ఆధార్ కార్డు,ఒక ఫోటో వీటితోపాటు ఒక జత జిరాక్స్ కాపీని పాఠశాలలో అందించి ప్రవేశం పొందవలెను, అలాగే ఇంటర్మీడి యట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందడానికి ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ చేసుకున్న విద్యార్థుల ఎంపికైన జాబితాను పాఠశాల నోటీసు బోర్డుపై అతికించడం జరిగింది ఎంపికైన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు,బదిలీ సర్టిఫికెట్ ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బోనఫైడ్స్కులం ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు,ఒక ఫోటో తో పాటు,ఒక జత జిరాక్స్ కాపీలను కళాశాలలో అందించి ప్రవేశం పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రాజారెడ్డి తెలిపారు

## భూక్యా రమేష్‌ను పరామర్శించిన సర్పంచ్ భూక్యా జానకీ రాములు నాయక్..



**మరిపెడ,మే30(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రి తండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్యా రమేష్ ప్రస్తుతం ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా మూలమర్రి తండా సర్పంచ్ భూక్య జానకీ రాములు నాయక్ శనివారం ఆస్పత్రికి వెళ్లి రమేష్‌ను పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని,మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే రమేష్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిం చారు.సర్పంచ్ వెంట ఉపసర్పంచ్ భూక్యా కిషన్ నాయక్,భూక్యా వెంకన్న,భూక్యా వీరన్న,బానోత్ తిరుపతి తదితరులు ఉన్నారు.

## సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్,ఎంపీడీవో



**నిజాంపేట,మే,30(సూర్య రేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేసి,కాంటా పూర్తయిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న,ఇన్‌చార్జి కార్యదర్శి అరిఫ్ హుస్సేన్,రైతులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలు కాల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి..

ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి



**మరిపెడ,మే30(సూర్యరేఖ)** పంట అవశేషాలను కాల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి వినతి పత్రం అందించారు.శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో డా.శబరీష్ ని మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్క అందించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ అవగాహన కల్పించినప్పటికీ కొంత మంది రైతులు తమ పంట అవశేషాలను కాల్చడం వలన భూమి భూసారం దెబ్బతిని దిగుమతి రాకపోగా,మంటలతో పక్కనే ఉన్న జామాయిల్,ఆయిల్ ఫామ్ మొక్కలు మోటార్లు, పైపులు కాలిపోవడం,భారీ ఎత్తున ఆస్తి నష్టం,ప్రాణ నష్టం సంభవిస్తున్నాయని తెలిపారు.దీనిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకునే విధంగా దిశా నిర్దేశం చేయాలని వారిని కోరారు.స్పందించిన ఎస్పీ ఇప్పటికే తమ చర్యలు ప్రారంభమయ్యాయని,ఉధృతంగా చర్యలు తీసుకునే విధంగా తమ శాఖను మరింత అప్రమత్తం చేస్తామన్నారు.

## కేరళ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి,మాజీ మంత్రి బినయ్ విశ్వం స్వాగతం పలికిన నాయకులు

**రాజేంద్రనగర్,మే30(సూర్యరేఖ)** హైదరాబాద్ కు విచ్చేసిన కేరళ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి,మాజీ మంత్రి బినయ్ విశ్వం శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. రామస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు పి. యాదగిరి,వడ్ల సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు జైపాల్ రెడ్డి,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి,శ్రీను తదితరులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు.



## భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలి..

భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి



**శంషాబాద్,మే30(సూర్యరేఖ)** శంషాబాద్ మండల కేంద్రంలోని భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నర్రాగిరి మాట్లాడుతూ...భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు అందరూ ప్రభుత్వం నుంచి ఇచ్చే ఇన్సూరెన్స్ కార్మికులు అందరూ చేయించుకోవాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.భవన నిర్మాణ,ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదం జరిగి మరణిస్తే ప్రమాద బీమా రూ.10లక్షల రూపాయలు ప్రభుత్వ సంక్షేమ బోర్డు నుండి ఆఆర్థిక సాయం అందుతుందన్నారు.కార్మికులు అనారోగ్యంతో సహజ మరణం చెందుతే రూ.2లక్షల రూపాయలు,కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో కానీ ఏదైనా ప్రమాదం జరిగి అంగవైకల్యం చెందుతే రూ.5 లక్షల రూపాయలు,కార్మికుల పిల్లల పెళ్లిళ్ల కోసం వివాహ ప్రోత్సాహం రూ.30వేల రూపాయలు,మహిళా కార్మికులు ప్రసూతి సహాయం 30వేల రూపాయలు,కార్మికులు ప్రమాదం జరిగి హాస్పిటల్ లో వైద్య చికిత్స చేసుకునే సమయంలో చికిత్స సహాయం రోజుకు 300 రూపాయలు,కార్మికులు మరణిస్తే రూ.30వేల రూపాయలు ఈ సౌకర్యాలను కార్మికులందరూ ప్రభుత్వం నుండి ఇచ్చే ఇన్సూరెన్స్ కార్డులను చేయించుకోవాలని కోరడం జరిగింది.ప్రభుత్వ నుండి వచ్చిన ప్రతి పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీను,రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సార్వజనిక గోసేవ కార్యక్రమం..

పంచగవ్యంతో సర్వపాప హరణం..





**రాజేంద్రనగర్,మే30(సూర్యరేఖ)** అధికమాసం,ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా గోసేవ కార్యక్రమం అత్తాపూర్‌లోని శ్రీఅనంత పద్మనాభస్వామి దేవాలయం పరిధిలో ఉన్న శ్రీకృష్ణ గోశాలలో శనివారం అధికమాసం, ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సార్వజనిక గోసేవ కార్యక్రమం నిర్వహించారు.పంచ పరివర్తన కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణతో పాటు గోవుల సంరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గోమాత సేవ భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగి ఉందని పేర్కొంటూ, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని గోసేవలో భాగస్వాములయ్యారు.గోసేవ ఎంతో గొప్పదని,గోమాత ముక్కోటి దేవతల స్వరూపమని చెప్పారు.గోవు పేడ,మూత్రం,పాలు, పెరుగు,నెయ్యి కలిపితే పంచగవ్యం అవుతుందని, దీన్ని స్వీకరించిన వారికి సమస్త పాపాలు తొలగిపోవడమే గాకుండా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.గోవులను పోషించాలని, గోశాలలకు సహకరించి అనుగ్రహం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, గోభక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మల్లాపూర్ డివిజన్ లో సభ్యత్వ నమోదు విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,మే30(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎస్ఐఆర్,బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ నియోజకవర్గంలోని ప్రథమ స్థానంలో ఉండేలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు .ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సభ్యత్వ నమోదు చేపడితేనే సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు.ఈ సమావేశంలో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరాపె ప్రత్యేక దృష్టి పెట్టాలి..

మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు



**చెన్నూర్,మే30(సూర్యరేఖ)** జైపూర్ మండలంలోని పౌనూర్,శివ్వారం గ్రామపంచాయతీలను శనివారం మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు సందర్శించి వివిధ అభివృద్ధి,పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు.గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేసిన ఆయన తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని,రహదారులు, మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.గ్రామాల్లో ప్లాస్టిక్ కవర్లు,ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.జల సంచయి--జల భాగీదారి సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వర్షపు నీటి సంరక్షణ ఆస్తులను మొబైల్‌లో నమోదు చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు.ఈ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులను పరిశీలించి,జూన్ 2వ తేదీ నాటికి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు.ఈ పర్యటనలో పౌనూర్,శివ్వారం గ్రామపంచాయతీల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, ప్రవీణ్,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి..

విబిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి 2005ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి..

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య



**మరిపెడ,మే30(సూర్యరేఖ)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించి విబిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి 2005ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ...పని ప్రదేశాలలో మంచినీటి సౌకర్యం,టెంటు,ప్రాథమిక కిట్టు,పనిముట్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని వీరయ్య డిమాండ్ చేశారు.పనిచేసిన కూలీలకు ప్లేసిప్పులు ఇచ్చి వారం వారం కూలీలకు వేతనాలు చెల్లించాలన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరలు విపరీతంగా పెంచడం వల్ల కూలీలు కొని తినలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి పనిలో రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి 2005ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కూలీలందరినీ ఏకం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షులు తాడూరి వీరేంకులు,అల్వాల పురుషోత్తం,చేనేపోయిన లాలయ్య,ఉపాధి మెట్లు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అమ్మ అక్షరమాలపై అవగాహన..



**నిజాంపేట,మే30(సూర్యరేఖ)**మండల కేంద్రంలో శనివారం ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో “ఉల్లాస్ అమ్మకు అక్షరమాల” కార్యక్రమంపై అవగాహన కల్పించారు.మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత,ప్రాథమిక విద్య అందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలకు కార్యక్రమం లక్ష్యాలు,ప్రయోజనాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సీసీలు వెంకటరాజ్యం,రవీందర్,ఆపరేటర్ స్వామి, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో పౌర హక్కుల దినోత్సవం..



**నిజాంపేట,మే30(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో శనివారం తహశీల్దార్ శ్రీనివాస్, గ్రామసర్పంచ్ ఆకుల స్వప్న రమేష్,ల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతిని పూర్తిగా విడనాడాలని బాల్య వివాహాలు మూఢనమ్మకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా కులం పేరుతో దూషించినా లేదా వివక్షకు గురిచేసినా వెంటనే పోలీసుశాఖ లేదా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సునీత,కానిస్టేబుల్ అశోక్,ఇన్చార్జ్ కార్యదర్శి అరిఫ్ ఉస్సేన్,అంగన్వాడీ టీచర్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి వీరుల' పథకంపై కలెక్టర్ సమీక్ష..

ప్రమాద బాధితులను కాపాడితే రూ.25,000 బహుమతి



**కామారెడ్డి,మే30(సూర్యరేఖ)** రహదారి ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేందుకు ఉద్దేశించిన ‘రహదారి వీరుల’(రహవీర్)పథకాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ పథకం అమలు తీరుపై ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రహదారి ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ప్రజలు తక్షణమే స్పందించి బాధితులకు సాయం చేయాలని,ప్రతి ఒక్కరూ ‘రహదారి వీరులు’గా మారాలని పిలుపునిచ్చారు.ప్రమాదంలో ఉన్నవారిని సకాలంలో కాపాడిన వారికి ప్రభుత్వం తరపున రూ.25,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటుఈ పథకాన్ని పారదర్శకంగా పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ‘డిస్ట్రిక్ట్ అప్రిసియేషన్ కమిటీ’ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా,సభ్యులుగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్,జిల్లా రవాణా అధికారి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తారని ఆయన వెల్లడించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు, బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూసేందుకు ప్రజలు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## ఎరువులు,విత్తనాల దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు..



**నెన్నెల్,మే29(సూర్యరేఖ)** నెన్నెల్ మండలంలో ఎరువులు విత్తనాల దుకాణాలపై మండల టాస్క్‌ఫోర్స్ బృందం విస్తృత తనిఖీలు నిర్వహించింది.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన,తహసీల్దార్ శ్రీనివాస్,ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు. రాబోయే వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.దుకాణాల్లో లైసెన్సులు, నిల్వలు,ధరల పట్టికలు,విక్రయ రికార్డులను పరిశీలించారు.రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందేలా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.నకిలీ లేదా నాసిరకం ఉత్పత్తుల విక్రయాలు,ఇతర అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

# మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి..





సమ్మె చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక..

ఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సంఘం అధ్యక్షులు కామ్రేడ్ వి హరినాథ్ రావు

**రాజేంద్రనగర్,మే30(సూర్యరేఖ)** తెలంగాణ మున్సిపల్ స్టాఫ్‌డకాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సంఘం అధ్యక్షులు కామ్రేడ్ వి.హరినాథ్ రావు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఏసురత్నం,రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయంలో కనీస వేతనాలు రూ.20 వేలు అమలు చేస్తున్నామని ప్రకటించడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాలు మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్,గ్రామ పరిధిలో ఉన్న పరిశ్రమలలో పనిచేసేటువంటి కార్మికులకు మాత్రమే ఆయన ప్రకటించిన వేతనాలు అమలవుతాయన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే అటువంటి కార్మికులకు పెంచకుండా పరిశ్రమలలో పనిచేసేటువఒటి కార్మికులకు యజమాన్యాలు ఇచ్చే జీతాలను ప్రభుత్వం నుండి ఇస్తున్నట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం అనుస్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా కార్మికులను నాలుగు విభాగాలుగా విభజించడం జరిగింది హైస్కిల్డ్ కార్మికులకు రూ.39వేల రూపాయలు అమలు చేయాలన్నారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపాలిటీలను కార్పొరేషన్ లో వీలినం చేయడం జరిగిందన్నారు.కార్మికులకు జిహెచ్ఎంసి పరిధిలో పనిచేసేటువంటి కార్మికులకు ఏ వేతనాలు ఇస్తున్నారో సిఎంసి ఏర్పాటు అయినప్పటి నుండి ఏరియర్స్ తో పాటు కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు.మున్సిపల్ కార్మికులు 2016లో సమ్మె చేసిన సందర్భంలో అధికారులు చర్చలు జరిపి కార్మికులకు క్యాజువల్ లీవులు15,జాతీయ పండుగ సెలవులు 8అమలు చేస్తామని సర్కులర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన సర్కిల్ ఎవరు నేటికీ 10 సంవత్సరాలు అయినా కూడా కార్మికులకు సెలవులు అమలు చేయకపోవడం మరి దారుణమన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ సెలవులని అమలు చేయాలని మండిపడ్డారు. పెరుగుతున్నటువంటి జనాభాకు,బస్తీలకు అనుగుణంగా కార్మిక సిబ్బందిని పెంచాలని అన్నారు.కార్మికులపై పనిభారం పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నారు.కార్మికులు ప్రమాదవశాస్తూ మరణిస్తే రూ.25లక్షల ఇవ్వాలని మరియు దాన సంస్కరణలు ఖర్చులు 30వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సంఘం అధ్యక్షులు డి.రాములు ,బాబు, యాదయ్య, దస్తగిరి ,ప్రకాష్,కమలమ్మ,నీలమ్మ,హసీనా బేగం,పి. లక్ష్మి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమీక్ష సమావేశానికి హాజరైన





ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,మే30(సూర్యరేఖ)** గాంధీభవన్ ప్రాంగణంలోని ఇందిరాభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ... “మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ ఏజెంట్లు,అన్ని డివిజన్ కమిటీలు మరియు అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలి,క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి”అని దిశానిర్దేశం చేశారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... “రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానున్న ‘ఎస్ఐఆర్’ ప్రక్రియపై సమగ్రంగా చర్చించారు . క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు,సూచనలు అందించారు సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను ప్రతి గడపకు చేర్చాలి”అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్,అసెంబ్లీ కోఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇంచార్జిలు మైనంపల్లి హన్మంతరావు , బండి రమేష్,కోలన్ హనుమంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి స్పందిస్తూ “అధిష్టానం ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలో బూత్ ఏజెంట్లు,డివిజన్ కమిటీల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం.ఎస్ఐఆర్ ప్రక్రియలో కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తాం.. రేవంతన్న పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తాం” అని తెలిపారు.

## దొంగ ఓట్లను తొలగించండి..

మహేశ్వరం నియోజకవర్గంలో కుప్పలు కుప్పలుగా దొంగ ఓట్లు..

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేసిన అందెల శ్రీరాములు



**జల్ పల్లి,మే30(సూర్యరేఖ)** మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పహాడీషరీఫ్,షహీన్ నగర్,జల్ పల్లి సర్కిల్ పరిధిలో కుప్పలు కుప్పలుగా దొంగ ఓట్లు ఉన్నాయని,రోహింగ్యాల ఓట్లను సైతం గుర్తించామని ,కేవలం 26బూత్ లలో 9,960 ఓట్లను గుర్తించామని, గుర్తించినటువంటి దొంగ ఓట్లను తొలగించాలని శనివారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం తోపాటు గుర్తించినటువంటి దొంగ ఓట్ల జాబితాను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ...ఒక్క ఓటు రెండు మూడు సార్లు ఒకే బూత్ లో ఉన్నాయని,తండ్రికి సంబంధం లేకుండా తల్లికి సంబంధం లేకుండా 18నుండి 25సంవత్సరాల సింగిల్ ఓట్లు కుప్పలు కుప్పలుగా ఉన్నాయని,అలాగే హిందువుల ఇండ్లపై ఆఇంటికి సంబంధం లేని ఒక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయని,బాలాపూర్ లోని రాయల్ కాలనీకి సంబంధించిన 392,393 బూత్ లలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలకు కూడా ఓట్లు ఉన్నాయని వాటిని కూడా గుర్తించామని పేర్కొన్నారు.అన్నిటికంటే విచిత్రం తండ్రికి41 సంవత్సరాలు ఉంటే కూతురికి 39సంవత్సరాలు ఉండడం ఇలాంటి ఓట్లు కూడా గుర్తించామని కలెక్టర్ కి వివరించామని తెలిపారు.వచ్చేనెల 25న ఎస్ఐఆర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ దొంగ ఓట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించి బిఎల్ఓలతో పూర్తి విచారణ జరిపించి ఈదొంగ ఓట్లు తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గ బిజెపి బిఎల్ఏ-2 అంబోజి శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజమోనీ రాజు ముదిరాజ్ పాల్గొన్నారు

## ఘనంగా ఆంధ్రప్రభ విలేకరి నెమ్మది వెంకటేష్ జన్మదిన వేడుకలు..

ఉప్పల్ ప్రెస్ క్లబ్(ప్రింట్,ఎలక్ట్రానిక్)

ఆధ్వర్యంలో నిర్వహణ..




**ఉప్పల్,మే30(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్,ఎలక్ట్రానిక్) ఆధ్వర్యంలో ఉప్పల్ ఆంధ్రప్రభ విలేకరి నెమ్మది వెంకటేష్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు సురేష్,ప్రవీణ్, ప్రశాంత్,సాంస్కృతిక కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొని నెమ్మది వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.జర్నలిజం రంగంలో నెమ్మది వెంకటేష్ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొని వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ... మీడియా రంగంలో నెమ్మది వెంకటేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ాకార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## ఆన్లైన్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు..



**నాంపల్లి,హైదరాబాద్,మే30(సూర్యరేఖ)** గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంబజార్లోని నారాయణభవన్,ప్రాంతంలోని ఓనివాసంలో ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహణ విశ్వసనీయ సమాచారం మేరకు గోల్కొండ జోన్ డిప్యూటీ కమిషనర్ జి.చంద్రమోహన్,గోషామహల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కె.చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో, గోషామహల్ ఇన్స్పెక్టర్ బి.శ్రవణ్ కుమార,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించి,చట్టవిరుద్ధంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వేణుగోపాల్ శర్మ అలియాస్ ఇడ్లీ వేణు (59),అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు వేణుగోపాల్ శర్మ వృత్తి బెట్టింగ్ నిర్వాహకుడు,నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు:ఒక వన్ప్లస్ నార్డ్ మొబైల్ ఫోన్,రూ.3,వేల నికర నగదు స్వాధీనం చేసుకొని,నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు.గతంలో గోషామహల్ మరియు చార్మినార్ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు బెట్టింగ్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని పోలీసులు తెలిపారు.గోల్కొండ జోన్ డిప్యూటీ కమిషనర్ జి.చంద్ర మోహన్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ..ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడే ఆటగాళ్లు,నిర్వాహకులు మరియు ప్రోత్సహించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్లైన్ కార్యకలాపాలను నిరంతరం గమనిస్తూ,బెట్టింగ్ వల్ల వచ్చే నష్టాలు,చట్టపరమైన పరిణామాలపై వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.ప్రజలు ఎలాంటి బెట్టింగ్ లేదా జూద క్రీడల్లో పాల్గొనవద్దని,ఇటువంటి చట్టవిరుద్ధమైన పనుల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# హిందువుల ఐక్యతకై నేటి హిందూ సమ్మేళనం జయప్రదం చేదాం..

బస్తీ ప్రముఖ్ మాణిక్ ప్రభు..

**నాంపల్లి,హైదరాబాద్,మే30(సూర్యరేఖ)** హిందువుగా జీవించు,గడపలోపలే కులం,గడపదాటితే హిందువులం,హిందువునని గర్వించు అంటూ హిందూ బంధువుల ఐక్యత చాటి చెప్పేందుకు హిందూ సమ్మేళన నిర్వాహణ సమితి ఆధ్వర్యంలో కేశవస్వామి బస్తీ,జీయాగూడ భాయ్యనగర్ ద్వారా హిందూ బంధువుల ఐక్యతకి జియ్యాగూడ డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో గల మున్సిపల్ క్రీడా మైదానం వేదికగా ఈనెల 31న ఆదివారం సాయంత్రం 6గంటలకు హిందూ సమ్మేళనం నిర్వహించ నున్నామని బస్తీ ప్రముఖ్ మాణిక్ ప్రభు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లంగర్ హౌస్ శ్రీరామచంద్రస్వామి దేవాలయ పీఠాధిపతి శ్రీశ్రీ సంత్ మహాంత్ రాహుల్ దాస్ బాబా స్వామీజీ,ముఖ్యవక్తగా మహారాజ్,మహిళా వక్తగా పూర్య శ్రీగాయత్రి లోహికర్ విశ్వహిందూ పరిషత్ భాయ్యనగర్ తదితరులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.ఈ సందర్బంగా జియాగూడ రంగనాకేశవస్వామి బస్తీ హిందూ మహాసమ్మేళన సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో బస్తీ ప్రముఖ్ మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. దేశానికి ఆత్మ హిందూ ధర్మం,హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం.కావున హిందూ సమాజాన్ని వైక్యత్యంచ్ఛువకుండా చేసి సమైక్యపరచి మన దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలిపాలని లక్ష్యంతో నేడి కాలమాన పరిస్థితుల్లో ఎదురెళ్తున్న అనేక సమన్యేను ఎదుర్కొనియుక హిందువుల ఐక్యత అవసరం.హిందూ సమాజం పట్ల గోరవప్రదం,ఏకత్వణా భావన,స్వర్గదం పట్ల, అంకితభావం,సేవాగుణం వంటి వాటిని వికసింఘచేయడానికి మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమైక్యతం ఏర్పాటు చేయబడినది.ఈ హిందూ సమైక్యత కార్యక్రమంలో కుటుంబ సభ్యులుగా పాల్గొని విజయవంతం చేయగలరని ఆహ్వానిస్తున్నాం అన్నారు. కార్యక్రమము



తరువాత అన్నప్రసాదం స్వీకరించండి,గడపలోపల కులం,గడప దాటితే హిందువులం,ప్రియ బంధువులం అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జీయాగూడ కేశవస్వామి బస్తీ హిందూ మహా సమ్మేళన నమితి బాలరాజ్,మహేందర్,అమర్నాథ్ హిరోడే తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నాలుగు తీర్మానాలకు ఆమోదం..






స్వచ్ఛ ఆటోలను ప్రారంభించిన కౌన్సిల్ సభ్యులు

**రామకృష్ణాపూర్,మే30(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు.సమావేశంలో నాలుగు అంశాలతో కూడిన ఎజెండాను రెవెన్యూ అధికారి కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించి వివరించారు.అనంతరం అన్ని అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.రామకృష్ణాపూర్ పట్టణంలో కోతుల సమస్య నివారణ కోసం వాటిని పట్టుకునేందుకు రూ.5 లక్షల అంచనా వ్యయానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది.అలాగే నీటి సరఫరా,వీధి దీపాల అత్యవసర మరమ్మతులు మరియు అవసరమైన సామగ్రి కొనుగోలుకు రూ.60వేల వ్యయాన్ని ఆమోదించారు.రోడ్ల పక్కన పెరిగిన పిచ్చిమొక్కల తొలగింపు,ఇతర పారిశుద్ధ్య పనుల నిర్వహణ కోసం రెండు జేసీబీలను అద్దె పద్ధతిలో తీసుకునేందుకు రూ.2లక్షల అంచనా వ్యయానికి కౌన్సిల్ సమ్మతి తెలిపింది.అదేవిధంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు రెండు ట్రాక్టర్లు,ఆరుగురు కార్మికులు, ఇద్దరు డ్రైవర్లను రెండు నెలలపాటు అద్దె ప్రాతిపదికన వినియోగించేందుకు రూ.4లక్షల అంచనా వ్యయాన్ని ఆమోదించారు.అనంతరం మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన నాలుగు స్వచ్ఛ ఆటోలను కౌన్సిల్ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.మారుతి ప్రసాద్,వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత,కౌన్సిలర్ కె. సతీష్,రెవెన్యూ అధికారి,డీఈ ఎం.సుమతి,ఎంఏఈ జి.ఆశ్రిత్‌తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి..

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం..

ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సహకారంతో అభివృద్ధి పనులు..

కలిసికట్టుగా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం..

అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

సర్పంచ్ బండ జ్యోతి మధురెడ్డి

బాల్ని ధర్మారం జీపీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

**మరిపెడ,మే30(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు సర్పంచ్ బండ జ్యోతి మధురెడ్డి అన్నారు.శనివారం ఆమె మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామ పంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మధు మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతో బాల్ని ధర్మారం పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.జీపీ పరిధిలో డ్రైనేజ్,వీధి దీపాలు, పరిశుభ్రత,రోడ్లకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చెయ్యడానికి తగిన ప్రణాళికతో ముందుకు వెళ్తునట్లు చెప్పారు.కలిసికట్టుగా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని,అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహాయ సహకారంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆమె ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే,ప్రభుత్వ సహకారంతో జీపీని మరింత అభివృద్ధిపథంలో నిలుపనున్నట్లు తెలిపారు.అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ జ్యోతి మధు కోరారు.కాంగ్రెస్





ప్రభుత్వంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకా లు అమలుతో పాటు గ్రామాలను అభివృద్ధి చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారి వెంకన్న,వార్డు సభ్యులు,గ్రామపెద్దలు, నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని సంతోషంగా గడపాలి..

ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహించినపుడే వ్యక్తులు,సంస్థ పురోగతి సాధ్యం..

వ్యవసాయ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్

ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు..






**రాజేంద్రనగర్,మే30(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా పని చేస్తున్న హరిసింగ్,డ్రైవర్ గా పని చేస్తున్న ఈ.లక్ష్మీనారాయణ,లు ఈ నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు.ఈ సందర్భంగా పరిపాలనా భవనం కమిటీ హాల్ లో వారికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.దీనికి ముఖ్యఅతిధిగా హాజరు అయిన వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్ వారిద్దర్నీ సన్మానించారు.సుదీర్ఘ కాలం వారిద్దరూ విశ్వవిద్యాలయానికి అందించిన సేవలని కొనియాడారు.ప్రతి ఉద్యోగి తన విధులని నీతి, నిజాయితీలతో నిర్వర్తించినపుడే వ్యక్తి గత పురోగతి, సంస్థ పురోగతి సాధ్యం అవుతుందని రిజిస్ట్రార్ అభిప్రాయప డ్డారు.ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది హరిసింగ్, లక్ష్మీనారాయణలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వారు విశ్వ విద్యాలయానికి అందించిన సేవలని అభినందించారు.

## ప్రేమ పేరుతో బ్లాక్ మెయిల్..యువకుడు అరెస్ట్




**మేడ్చల్,మే30(సూర్యరేఖ)** ప్రేమ పేరుతో యువతికి దగ్గరై లైంగికంగా వేధించడమే కాకుండా తన ఫోటోలను అశ్లీలంగా మార్చి యువతీని బ్లాక్ మెయిల్ చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మెదక్ జిల్లా తూప్రాన్ కు చెందిన సాధానాల సంతోష్ తండ్రి పేరు వెంకటేశ్వర్ రావ్ అనే యువకుడు స్థానికంగా ఓకళాశాలలో విద్యను అభ్యసిస్తూ ఉన్నాడని,తన సహచర విద్యార్థినితో ప్రేమ పేరుతో దగ్గరై లైంగికంగా వేధించడమే కాకుండా తన ఫోటోలను అశ్లీల ఫోటోలుగా మార్చి బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని యువతి ఫిర్యాదు మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును మేడ్చల్ స్టేషన్ కు బదిలీ చేయగా కేసు నమోదు చేసి యువకుడిని రిమాండ్ కు తరలించినట్లు ఏసిపి శంకర్ రెడ్డి వెల్లడించారు.

## ఏరియాలో పదవీ విరమణ వేడుకలు..

సింగరేణి ఉద్యోగుల సేవలకు ఘన గుర్తింపు



**మందమర్రి,మే30(సూర్యరేఖ)** సింగరేణి సంస్థ మందమర్రి ఏరియాలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు శనివారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో డిప్యూటీ ఎస్ఎస్ఓ (సర్వే) ఎ.ప్రసాద్‌రావు,అసిస్టెంట్ సూపరింటెండెంట్ (స్పెషల్ గ్రేడ్)ఎం.ఎస్. అనంతలక్ష్మిల పదవీ విరమణను పురస్కరించుకుని ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ...సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల కృషి కీలకమని పేర్కొన్నారు.పదవీ విరమణ పొందిన ఇద్దరు ఉద్యోగులు తమ విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసి సంస్థకు విశేష సేవలు అందించారని కొనియాడారు.అనంతరం వారిని శాలువాలు ,పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.పదవీ విరమణ అనంతరం కూడా వారు ఆరోగ్యంగా,ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జి.ఎల్. ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్(పర్సనల్) సీహెచ్.అశోక్, జీఎం కార్యాలయ సిబ్బంది,ఉద్యోగులు,కుటుంబ సభ్యులు పాల్గొని పదవీ విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ముగింపులో సహోద్యోగులు వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి.





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి,మే30(సూర్యరేఖ)** రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు,నిల్వ,రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎసిసి ప్రాంతంలో గల హనుమాన్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి,నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దాన్యం నిల్వ,తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ,రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని,లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వాసవి,అంబికా సాయి,సప్తగిరి రైస్ మిల్లులతో పాటు సారంగపల్లి,పొన్నారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు,నిల్వ,ధాన్యం దిగుమతి,సిఎంఆర్ ప్రక్రియలను పరిశీలించారు.ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు,నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు,తూకం యంత్రాలు,ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు.అనంతరం నస్పూర్ మండలంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు కర్రసాములో ఉచిత శిక్షణ..





గౌతమ్ ఎంటర్ప్రైజెస్ సంస్థ చైర్మన్ డాక్టర్ బాలరాజ్ ముదిరాజ్

**రాజేంద్రనగర్,మే30(సూర్యరేఖ)** యువతలో ధైర్యం,క్రమశిక్షణ,దేశభక్తి,ఆత్మరక్షణ భావనలను పెంపొందించలనే లక్ష్యంతో కర్ర సాము శిక్షణ తరగతులను నిర్వహించినట్టు గౌతమ్ ఎంటర్ప్రైజెస్ సంస్థ చైర్మన్ డాక్టర్ బాలరాజ్ ముదిరాజ్ వెల్లడించారు.సంస్థ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా 200మంది యువతీ,యువకులకు ఉచితంగా కర్ర సాము,కత్తి సాములో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించారు.రాజేంద్రనగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ముగింపు కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు.200 మంది యువతి యువకులు తాము శిక్షణ పొందిన కర్ర సాము,కత్తి సాము విన్యాసాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.శిక్షణలో పాల్గొన్నా వారందరికీ సర్టిఫికెట్లు,జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ...వేసవి కాలం సందర్భంగా విద్యార్థులతో పాటు యువతీ యువకుల కోసం ఈఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.తాము ఊహించిన దానికంటే ఎక్కువ మంది ఈశిక్షణలో పాల్గొన్నట్టు తెలిపారు.అనంతరం హైకోర్టు న్యాయవాది నరేష్ రెడ్డి,చార్మినార్ బాగ్ ఆర్ఎస్ఎస్ కార్యవాహరంగా రామాంజనేయులు మాట్లాడుతూ... భారతీయ యుద్ధ కలలు చరిత్ర ప్రస్తుత యువతకు ఎంతో అవసరం అన్నారు.సమాజ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో ప్రాముఖ్యమైందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు.గౌతమ్ ఎంటర్ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారితో పాటు వారి కుటుంబ సభ్యులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాల్వరీ బాప్టిస్ట్ చర్చ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)

**ఉప్పల్,మే30(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని బీరప్పగడ్డ డివిజన్ శ్రీనగర్ కాలనీలో పాస్టర్ మనోహర్ తమ స్వంత భవనంలో నిర్మించిన కాల్వరీ బాప్టిస్ట్ చర్చ్ శనివారం అత్యంత వైభవంగా ప్రారంభించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాంతానికి చెందిన పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ పెద్దలు,చర్చి నాయకులు,విశ్వాసులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం పాస్టర్ మనోహర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కూడా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)మాట్లాడుతూ..."ప్రార్థనా మందిరాలు సమాజంలో ప్రేమ,శాంతి,సోదరభావం మరియు మానవతా విలువలను పెంపొందించే పవిత్ర కేంద్రాలు.కాల్వరీ బాప్టిస్ట్ చర్చ్ ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తూ సమాజ సేవలో ముందుండాలని కోరుకుంటున్నాను.మత సామరస్యం మరియు ఐక్యతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది" అని అన్నారు.అలాగే పాస్టర్ మనోహర్ వారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ, చర్చ్ నిర్మాణం ద్వారా సమాజానికి



అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన క్రైస్తవ సంఘ పెద్దలకు,పాస్టర్లకు,విశ్వాసులకు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..



**మందమర్రి,మే30(సూర్యరేఖ)**సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో థీసన్స్ ఆఫ్ థండర్ సత్క్రియ వరల్డ్ వైడ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలోని ఫస్ట్ బిలీవర్స్ థండర్ చర్చ్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఇవాంజలిన్ నాయకత్వంలో డాక్టర్ లక్ష్మీ ప్రసన్న,డాక్టర్ డైసీలు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత,రక్తంలో చక్కెర స్థాయి,ఎత్తు, బరువు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.శిబిరాన్ని ఉద్దేశించి ట్రస్ట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జూపాక సోలోమన్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు.ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో సంస్థ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూపాక సుజాలత మాట్లాడుతూ... పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 80మందికి పైగా ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు శిబిరం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు.

## ముదిరాజ్‌ల అభివృద్ధికి ఫిష్ మార్కెట్లు,ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలి..

మంత్రి వాకిటి శ్రీహరికి గరిగే సుమన్ వినతి



**మందమర్రి,మే30(సూర్యరేఖ)** జిల్లాలో చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజ్ కుటుంబాల సంక్షేమం కోసం మంచిర్యాల, మందమర్రి ప్రాంతాల్లో ఫిష్ మార్కెట్లు,ఫిషరీ యూనిట్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో రాష్ట్ర పశుసంవర్ధక,పాడి అభివృద్ధి,మత్స్యశాఖలు,క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని శనివారం కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాలోని అనేక ముదిరాజ్ కుటుంబాలు సంప్రదాయ కులవృత్తిగా చేపల వేట,చేపల విక్రయాలపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ,సరైన మార్కెట్ వ్యవస్థ లేకపోవడంతో ఆశించిన ఆదాయం పొందలేకపోతున్నారని వివరించారు. జిల్లా కేంద్రం మంచిర్యాలతో పాటు మందమర్రిలో కూడా చేపల విక్రయాలకు అనువైన ఆధునిక ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేస్తే మత్స్యకారులకు మేలు జరుగుతుందని తెలిపారు.మత్స్యకార కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన సౌకర్యాలను అందించాలని మంత్రి వాకిటి శ్రీహరిని గరిగే సుమన్ విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు..

పదవి విరమణ చేసిన సీనియర్ లైబ్రరీ అసిస్టెంట్ వలిహుస్సేన్

ఘనంగా పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం:

వలి హుస్సేన్ దంపతులను ఘనంగా సన్మానించిన విశ్వవిద్యాలయం అధికారులు..

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్



**రాజేంద్రనగర్,మే30(సూర్యరేఖ)**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో సీనియర్ లైబ్రరీ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వలిహుస్సేన్ శనివారం ఉద్యోగ విరమణ చేశారు.ఈ సందర్భంగా నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వలిహుస్సేన్ ను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తో పాటు గ్రంథాలయ సిబ్బంది,శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించారు.విశ్వవిద్యాలయ గ్రంథపాలకులు డాక్టర్ ఎన్.పీ.రవికుమార్ ఆధ్వర్యంలో ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం బోధనేతర సంఘం నేతలు,అలాగే లైబ్రరీ సిబ్బంది పాల్గొని విశ్వవిద్యాలయానికి మూడు దశాబ్దాలకు పైగా వలి హుస్సేన్ అందించిన సేవలను కొనియాడారు.పని పట్ల అంకితభావం,నిబద్ధతతో వలి హుస్సేన్ అందరికీ ఆదర్శంగా పనిచేశారని ఈ సందర్భంగా గ్రంథ పాలకులు డాక్టర్ ఎన్.పి రవికుమార్ అన్నారు.తమ తోటి ఉద్యోగులందరి సహకారంతో తనకు అప్పగించిన బాధ్యతలను తన శక్తి మేరకు నిర్వహించగలిగానని ఈ సందర్భంగా వలిహుస్సేన్ అన్నారు.రాజేంద్రనగర్ లోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హుస్సేన్ కుటుంబ సభ్యులు ఆయన శ్రేయోభిలాషులు పాల్గొని ప్రసంగించారు.

# వేరు వేరు ఘటనల్లో ముగ్గురి అదృశ్యం..







**రాజేంద్రనగర్,మే30(సూర్యరేఖ)** వేరు వేరు ఘటనల్లో ముగ్గురు అదృశ్యం అయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుం ది.రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... రాజేం ద్రనగర్ హైదర్గూడ శివనగర్ కాలనీకి చెందిన లక్ష్మమ్మ(70) ఈనెల 10వ తేదీన స్వగ్రామానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళింది.ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**మరో ఘటనలో...**

మానసిక ఆరోగ్యం సరిగ్గా లేని ఓ మహిళ అదృ శ్యం అయింది.వివరాల ప్రకారం..ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఈ నెల 15 వ తేదీన కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా బయటకి వెళ్ళింది.దీంతో గమనించిన కుటుంబ సభ్యులు బంధువులు,స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు.అయినా ఫలితం రాకపోవడంతో పోలీసు లకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**మరో ఘటనలో..**

ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఓ వృద్ధుడు బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు.వివరాల ప్రకారం..పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే మధుమల్ హనుమంతు (70),ఈ నెల 25వ తేదీన ఎవరికి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్ళాడు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువులు,స్నేహితుల ఇళ్లలో వాకబు చేశారు.అయినా ఫలితం లేకపోవడంతో పోలీసు లకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆచూకీ కోసం వెతుకుతు న్నారు.ఎవరికైనా తప్పిపోయిన వారి వివరాలు తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 8712568174 లలో సంప్రదించాలని కోరారు.

# ప్రజల యొక్క..ప్రజల చేత..ప్రజల కొరకు..







జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే30(సూర్యరేఖ)** ప్రజల యొక్క-ప్రజలచేత-ప్రజల కొరకు ఏర్పడిన ప్రజాస్వామ్యం మన దేశంలో కొనసాగుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య,మంచిర్యాల నియో జకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,ఇతర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాధికారాన్ని చేపట్టే వారిని ఎన్నుకునే శక్తివంతమైన ఓటు హక్కు ప్రజలకు కల్పించబడిందని తెలిపారు.రాజ్యాంగం దేశాల వారీగా వివిధ రకాలుగా ఉంటుందని,మన దేశంలో అమలులో ఉన్న రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉన్నామని తెలిపారు. శాసనసభ,పార్లమెంట్, సర్పంచ్,మండల పరిషత్, జిల్లా పరిషత్,స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకునే స్వేచ్ఛ కలిగి ఉన్నామని,రాష్ట్ర,కేంద్ర ఎన్నికల సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించడం జరుగు తుందని, సరైన నాయకులను ఎన్నుకునే స్వేచ్ఛ,హక్కు ప్రతి ఓటరుకు ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో ప్రజలకు కల్పించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ...రాష్ట్రంలో విద్యాభివృ ద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని,ప్రతి ఒక్కరు చదువుకోవాలని తెలిపారు.విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని,సమాజంలోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని,జ్ఞానం సంపాదించు కోవాలని, హక్కులు,చట్టాలు తెలుసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులు ఆత్మ రక్షణ విద్య నేర్చుకోవాలని తెలిపారు. దేశంలో అనేక రకాల మతాలు,కులాలు, విభిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ అందరం కలిసి జీవిస్తున్నామని,మనది యువ భారత దేశమని,దేశ భవిష్యత్తు యువతదేనని అన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి శిక్షణ తప్పనిసరి..

పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ జ్ఞాన ప్రకాష్

**రాజేంద్రనగర్,మే30(సూర్యరేఖ)** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి కొరకు వివిధ రంగాలలో శిక్షణలు పొందాలని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ జ్ఞాన ప్రకాష్ అన్నారు.పాలు పాల పదార్థాలు,ఉత్పత్తులు శిక్షణ ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి నాబార్డ్ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో ఎస్ అండ్ టి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో గల 30 మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు శిక్షణ పూర్తి పూర్తిచేసుకుని పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ సందర్శనకు వచ్చిన మహిళలను అభినందించారు.పాలు,పాల పదార్థాలు, ఉత్పత్తులు,పాడి సంరక్షణ అంశంపై గత పది రోజులుగా శిక్షణను గురించి తెలుసుకొని వారిని ఉద్దేశించి మహిళలు గ్రూపుగా ఏర్పడి మహిళలు పాలు పాల పదార్థాలు ఉత్పత్తులను రూపొందించి బ్రాండింగ్ ప్యాకింగ్ చేసి యాదాద్రిలో గల దేవస్థానంలో దాని హైదరాబాద్ లో గాని ఇతర పెద్ద పెద్ద పట్టణాలలో మార్కెటింగ్ చేసుకునే విధంగా అవగాహన కలిగి ఉండాలని పాల పదార్థాలను ముఖ్యంగా పరిశుభ్రంగా ఉండే విధంగా రూపొందిం చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహించిన సిరి స్వచ్ఛంద సేవా సంస్థను అధ్యక్షులు ఎదునూరు శ్రీనివాసును అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషన్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్,డాక్టర్ మాధురి అసోసియేట్ డీన్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ డాక్టర్ సాహిత్య రాణి అసోసియేట్ ప్రొఫెసర్ స్నేహ ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ నవనిర్మాణ సంకల్ప సభ విజయవంతం చేద్దాం..

జనసేన నాయకుడు ఎన్.మల్లేష్




**కామారెడ్డి,మే30(సూర్యరేఖ)** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండో తేదీన తెలంగాణ నవనిర్మాణ సంకల్ప సభ విజయవంతం చేద్దామని కామారెడ్డి జిల్లా జనసేన పార్టీ నాయకులు ఎన్.మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ రెండో తేదీన సాయంత్రం మూడు గంటలకు సంధ్యా కన్వెన్షన్ గచ్చిబౌలి హైదరాబాదులో తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప జనసేన సాదక్ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కావున ఆహ్వానం అందుకున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జనసేన పార్టీ ఐడి కార్డు తీసుకొని సంధ్య కన్వెన్షన్ గచ్చిబౌలికి రావాలని జన సైనికులకు వీర మహిళలకు జనసేన పార్టీ కామారెడ్డి నాయకుడు నక్క మల్లేష్ తెలిపారు ఈ కార్యక్రమానికి జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

## జన్నారంలో పలువురు ఏఈఓలు బదిలీలు..

**జన్నారం,మే30(సూర్యరేఖ)** జన్నారం మండలంలోని వ్యవసాయశాఖలో పనిచేస్తున్న పలువురు ఏఈఓ,లను బదిలీ చేస్తూ వ్యవసాయశాఖ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.మండల కేంద్రంలోని కవ్వాల్ క్లస్టర్ లో పనిచేస్తున్న సయ్యద్ అక్రముల్ల సింగరాయపేట క్లస్టర్ కు బదిలీ అయ్యారు.అతని స్థానంలో జైపూర్ మండలం నుండి అఖిల్ నాయక్ ను నియమించారు. జన్నారం క్లస్టర్ శ్రీసంధ్య ఆసిఫాబాద్ జిల్లా వాంకిడికి బదిలీ కాగా ఆమె స్థానంలో పెద్ద పెల్లి జిల్లా ఏఈఓ అఖిలను నియమించడం జరిగింది.సింగరాయపేట వ్యవసాయ శాఖఅధికారి సాయి దండపెల్లి మండలం వెలగనూరుకు బదిలీ అయ్యారు.వీరందరూ శనివారం సాయంత్రం తమకు కేటాయించినటువంటి స్థానాలలో కర్తవ్యాలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తుంది.కవ్వాల్ క్లస్టర్లో ఏఈఓగా పనిచేసిన అక్రముల బదిలీ వార్త వినగానే పలువురు రైతులు నీరు జానకి గురయ్యారు.ఇంత మంచి అధికారి ఎక్కడినుండి బదిలీ అవ్వడం తమకు బాధ కలిగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం..



**జన్నారం,మే30(సూర్యరేఖ)** జన్నారం పోలీస్ స్టేషన్ లో లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్,జన్నారం సబ్ ఇన్స్పెక్టర్,ల ఆధ్వర్యంలో వాట్సాప్ గ్రూపులు,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రూప్ అడ్మిన్లు గ్రూప్ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలని, అనవసరమైన వీడియోలు,మెసేజ్లు,పుకార్లను గ్రూపులలో పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని వారు తెలిపారు.నిబంధనలను పాటించని ఎడల గ్రూప్ సభ్యులు,గ్రూప్ అడ్మిన్లపై తగు చర్యలు తీసుకుంటామని లక్షెట్టిపేట సిఐ కృష్ణమూర్తి, జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీ నాయకులు,పౌరులు పాల్గొన్నారు

## ఆసరా కోసం అడుగులు...

హామీని చేతల్లో చూపిన మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య నాగరాజు


**ఓటు కోసం ఇచ్చిన మాట అధికారం వచ్చిన తరువాత మర్చిపోకుండా,ప్రజల కష్టాన్ని దగ్గరగా చూసి పరిష్కారంగా ఆసరపించి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన రామాయంపేట మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు సర్వ నాలుగో వార్డు ప్రజల హృదయాలను తాకింది..**



**రామయంపేట,మే30(సూర్యరేఖ)** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను మరచిపోకుండా ,ప్రజలకు అవసరమైన సేవలను వారి ఇంటి ముంగిటకే తీసుకురావాలనే సంకల్పంతో రామాయంపేట మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలో ఆసరా పింఛన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య నాగరాజు చొరవతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులు ఇకపై పింఛన్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతంగా సేవలు పొందే అవకాశం కలిగింది.ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయడమే ప్రజాప్రతినిధుల అసలు బాధ్యత అని మరోసారి నిరూపిస్తూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వార్డు ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ సదుపాయం అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు..అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లావణ్య నాగరాజు మాట్లాడుతూ....ప్రజల సంక్షేమమే తమ లక్ష్యం అని ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని పేర్కొన్నారు ప్రజల అవసరాలను గుర్తించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గజవాడ నాగరాజు,బైరం స్వప్న కుమార్,గుగులోత్ రవి, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్,కాంగ్రెస్ నాయకులు దాకి స్వామి,పోచమ్మల గణేష్,మోబిన్,బైరం కుమార్, 4వ వార్డు సభ్యులు ఖదీర్ బాయ్,చిలుక విరాట్, తాహెర్,హాసం,కృష్ణ,రావి,జొన్నల రవి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా స్థాయి ప్రశిక్షణ శిబిరం..



**మేడ్చల్,మే30(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ కేంద్ర,రాష్ట్ర నాయకత్వాల ఆదేశాల మేరకు మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి ప్రశిక్షణ శిబిరం విబిఐటి కళాశాలలో అత్యంత ఘనంగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం,క్రమశిక్షణ,ప్రజలతో అనుసంధానం,భవిష్యత్తు రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే విధానాలపై సమగ్ర మార్గదర్శనం చేశారు. ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జాతీయ నాయకులు మురళీధర్ రావు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని,సిద్ధాంత నిబద్ధత,క్రమశిక్షణ,నిరంతర ప్రజాసేవ ద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఈ శిక్షణా శిబిరంలో జిల్లా పదాధికారులు,జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు,అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం, బాలచందర్,వెంకట్రావు,కోరపాక అంజి,నాచారం డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి,వివిధ మోర్చాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,మండల అధ్యక్షులు,శక్తికేంద్ర ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాథకు అండగా నిలిచిన ప్రజాప్రతినిధులు...



**రామాయంపేట,మే30(సూర్యరేఖ)** మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా రామాయంపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు.. బంధువులు లేరు...పలకరించే మనిషి లేడు...చివరి చూపు చూసే వారు కూడా లేని పరిస్థితిలో ఓ నిరుపేద మహిళ మృతిచెందింది. జీవితాంతం ఒంటరితనంతో పోరాడిన ఆమెకు,కనీసం మరణానంతరం గౌరవప్రదమైన వీడ్కోలు లభించేలా రామాయంపేట మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు ముందుకొచ్చారు. అనాథ శవానికి స్వయంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని చాటిచెప్పారు. ఈ ఘటన స్థానికులను కంటతడి పెట్టించడమే కాకుండా ప్రజాప్రతినిధుల సామాజిక బాధ్యతకు అద్దం పట్టింది. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎరుకలి విజయ అనే నిరుపేద మహిళ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తన గుడిసెలో మృతిచెందింది. కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ లేకపోవడంతో ఆమె మృతదేహం అనాథగా మారిన విషాదకర పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ఆదేశాల మేరకు మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు వెంటనే స్పందించారు. మృతురాలికి గౌరవప్రదంగా చివరి వీడ్కోలు పలికేందుకు ముందుకు వచ్చి స్వయంగా అంత్యక్రియలు నిర్వహించారు. మరణించిన వ్యక్తి ఎవరిదైనా కావచ్చు...కానీ చివరి సంస్కారాలు మాత్రం మానవత్వంతో జరగాలనే భావనతో కౌన్సిలర్లు గజవాడ నాగరాజు,దేవుని రంజిత్,పుట్టి సందీప్,గుగులోత్ రవి తదితరులు అంత్యక్రియల బాధ్యతను భుజాన వేసుకున్నారు. వారి సేవా భావం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కదిలించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల యాదగిరి,పోచమ్మల గణేష్, దాకి స్వామి,తోంటావాలి యాదగిరి,సాల్మన్ రాజు, తాహెర్ భాయ్,ఎల్లం,చిలుక విరాట్,పోచమ్మల భాను,సుధీర్ గౌడ్,అక్కల నరేందర్,దేవుని నరేష్, సోహెల్,కారు టాక్సీ డ్రైవర్ యూనియన్ సభ్యులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు. స్థానికులు మాట్లాడుతూ... "పదవులు ప్రజాసేవ కోసమే అన్న మాటను ఈ ప్రజాప్రతినిధులు చేతల్లో చూపించారు. అనాథకు అండగా నిలిచి మానవత్వాన్ని నిలబెట్టారు" అని ప్రశంసించారు. సమాజంలో స్వార్థం పెరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్న వేళ...రామాయంపేటలో జరిగిన ఈ ఘటన మాత్రం మానవత్వం ఇంకా చావలేదని,మనిషి మనిషికి అండగా నిలిస్తేనే సమాజం గొప్పదవుతుందని మరోసారి గుర్తు చేసింది. ఒంటరిగా కన్నుమూసిన ఓ మహిళకు గౌరవప్రదమైన అంతిమ వీడ్కోలు అందించిన ఈ సేవా కార్యక్రమం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోనుంది.

## బాల్క సుమన్ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ ఆందోళన..

రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు





**మందమర్రి,మే30(సూర్యరేఖ)** బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అరెస్టును నిరసిస్తూ శనివారం మందమర్రి పట్టణంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక కోల్‌బెల్ట్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనకు ముందు సింగరేణి పాఠశాల సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న నాయకులు,బాల్క సుమన్‌తో పాటు పార్టీ నాయకులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం చేపట్టిన రాస్తారోకో సుమారు గంటపాటు కొనసాగడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను విస్మరించి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, అవినీతి,అక్రమాలు విస్తరించాయని వారు విమర్శించారు. ఒకప్పుడు తెలంగాణకు ఆర్థిక బలంగా నిలిచిన సింగరేణి ప్రస్తుతం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోందని, సంస్థ భవిష్యత్తుపై కార్మికుల్లో ఆందోళన నెలకొందని అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన టీబీజీకేఎస్ సమావేశంలో బాల్క సుమన్ చేసిన ప్రసంగాన్ని వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఆయన ఎక్కడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదని నాయకులు స్పష్టం చేశారు. ప్రసంగంలోని కొద్ది భాగాలను మాత్రమే చూపిస్తూ రాజకీయ కుట్రకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బాల్క సుమన్‌పై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు స్థలం గుర్తించి కేటాయించాలి..

స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు రేఖ రమేష్ యాదవ్

స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ విజయానంద్ కు వినతి..



**మరిపెడ,మే30(సూర్యరేఖ)** మరిపెడ పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తగిన స్థలాన్ని గుర్తించి కేటాయించాలని స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు రేఖ రమేష్ యాదవ్ పురపాలక సంఘం చైర్ పర్సన్,పురపాలక ఇంజినీరింగ్,పట్టణ ప్రణాళిక విభాగ అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం ఆయన స్ఫూర్తి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఏడెల్లి శివకుమార్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు దేవరశెట్టి లక్ష్మీనారాయణ,ఉప్పల సతీష్‌లతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ విజయానంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత చరిత్రలో స్వాభిమానం,ధైర్యసాహసం,పరిపాలనా దక్షతకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మరిపెడ పట్టణంలో ఏర్పాటు చేయడం ద్వారా యువతకు స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. అలాగే జాతీయ భావజాలాన్ని పెంపొందించడంతో పాటు చరిత్రను గుర్తు చేసే కేంద్రంగా విగ్రహం నిలుస్తుందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా కొత్త రహదారులు,కూడళ్లు రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పడుతో ఆ ప్రాంతానికి గుర్తింపు లభిస్తుందన్నారు. విగ్రహం చుట్టూ అందమైన ఉద్యానవనం,విద్యుత్ అలంకరణలు,జాతీయ జెండా స్తంభం,ప్రజలు కూర్చునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం ప్రత్యేక ఆకర్షణగా మారుతుందని తెలిపారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని పశు వైద్యశాల ఏరియా (కూడలి) ప్రాంతాన్ని విగ్రహ ఏర్పాటుకు అనువైన ప్రదేశంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రణాళిక అధికారులు,సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, కారంపుడి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మా ధాన్యం తేమ చూడండి సారూ .. తహసీల్దార్ ఆఫీస్ ముందు బస్తాలతో రైతులు

**నెన్నెల :** కాంగ్రెస్ సర్కార్ పాలనలో రైతన్నలకు తిప్పలు తప్పడం లేదు. ఆరుగాలం పండించిన పంటను అమ్ముకుందామంటే కష్టాలు తప్పడం లేదు. అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సారూ మా వడ్లు కాంట చేసి ఇరవై రోజులయింది.. కాంట అయిన బస్తాలను లారిలో ఎక్కించండి అంటే సదరు డీసీఎంఎస్ నిర్వాహకుడు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదేందీ అని అడిగితే కాంట చేసిన బస్తాలను మరలా వడ్లను కింద పోసి తేమ చూసిన తర్వాతే కాంట చేయాలని అంటున్నారని మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లికి చెందిన రైతులు మెండే కిష్టయ్య, కాల్వ రాజాం, బండి రమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారంతా శనివారం తాసిల్దార్ కార్యాలయం ముందు బస్తాలు తీసుకు వచ్చి వారి ఆవేదనను తహసీల్దార్ శ్రీనివాస్‌కు చెప్పుకున్నారు. సారు వాళ్లు పట్టించు కోవడం లేదు మీరన్నా మా వడ్లను తేమ చూసి పంపండి.. అంటూ వేడుకున్నారు. పలుకుబడి ఉన్న వాళ్ళవి తేమ కూడా చూడడం లేదని తమ వడ్లు ఎండలకు ఎండి తేమ 9 వరకు వచ్చిందని రైతులు చెప్పారు. మే 10న కాంట అయిన బస్తాలను ఖాళీ చేయమంటే ఎలా సారు. మళ్లీ కాంట చేస్తే హమాలీ ఛార్జీలు మా మీదనే పడుతున్నాయని ఆందోళన చెందారు. ఇది కావాలనే మమ్ములను వేదిస్తున్నారని ఒక వేళ తమ బస్తాలను లోడింగ్ చేయకుంటే మమ్ములను వేధిస్తున్న వారి పేర్లు రాసి ఇక్కడే చస్తామని కన్నీరు పెట్టారు. దీంతో తహసీల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని రైతులకు నచ్చజెప్పారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్ కాసర్ల పద్మకు సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ కన్నీటి నివాళి

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మకు మున్సిపల్ కౌన్సిల్ కన్నీటి నివాళి అర్పించింది. ఈ మేరకు శనివారం సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. గుండెపోటుతో బీఆర్ఎస్ కౌన్సిలర్ కాసర్ల పద్మ శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మున్సిల్ కౌన్సిల్ సమావేశంలో మొదటగా కౌన్సిలర్ కాసర్ల పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతి కౌన్సిల్‌కు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. కౌన్సిలర్ పద్మ సంతాపకంగా సమావేశాన్ని నిర్వహించి అనంతరం సమావేశాన్ని జూన్ 3వ తేదీకి వాయిదా వేశారు.

## ఉద్యాన పంటల రైతులకు సబ్సిడీపై "డ్రిప్ ఆటోమేషన్" సాంకేతికత అందజేత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె.బంగ కోటేశ్వర్**

**చుంచుపల్లి, మే 30 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉద్యాన పంటల రైతులకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ శుభవార్త అందించింది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తున్న రైతులకు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు "డ్రిప్ ఆటోమేషన్" సాంకేతికతను సబ్సిడీపై అందించనున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. బంగ కోటేశ్వర్ తెలిపారు. డ్రిప్ ఆటోమేషన్ వ్యవస్థ ద్వారా రైతులు మొబైల్ ఫోన్ లేదా కంట్రోల్ యూనిట్ సహాయంతో నీటి పారుదల వ్యవస్థను సులభంగా నియంత్రించవచ్చు. దీంతో నీటి వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్, శ్రమ, సమయం ఆదా అవుతాయని చెప్పారు. నేలలోని తేమ స్థాయిని బట్టి ఆటోమేటిక్‌గా నీటి సరఫరా జరిగే విధంగా ఈ వ్యవస్థ పని చేస్తుందన్నారు. ఈ పథకం కింద ఒక హెక్టారు విస్తీర్ణానికి డ్రిప్ ఆటోమేషన్ యూనిట్ ధర రూ.40,000గా నిర్ణయించారు. ఇందులో రైతులకు 55 శాతం సబ్సిడీగా రూ.22,000 అందించగా, మిగిలిన 45 శాతం అంటే రూ.18,000 రైతులు భరించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ సబ్సిడీని =ఖవ్/్రాణవీజ పథకాల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఆసక్తి గల రైతులు తమ సమీప ఉద్యాన శాఖ కార్యాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

# బిజినెస్

## ఎల్ఐసీ ఇక రియల్టీపై ఫోకస్




**న్యూఢిల్లీ:** రియల్టీ ఆస్తుల నుంచి మెరుగైన రిటర్నులను సాధించాలని ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీ చూస్తోంది. ఇందుకుగాను విడిగా అనుబంధ సంస్థ ఏర్పాటు అవకాశాలను అన్వేషిస్తోంది. భారీగా ఉన్న ఆస్తులను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా తాజా ప్రణాళికలకు తెరతీయనుంది. కంపెనీ ఆస్తుల కనీస విలువ రూ. 60,000 కోట్లుగా అంచనా వేసింది. కార్యకలాపాల నిర్వహణలో భాగంగా గత 7 దశాబ్దాలుగా రియల్టీ ఆస్తులను సమకూర్చుకుంటున్నట్లు కంపెనీ సీఈవో, ఎండీ ఆర్.దొరైస్వామి పేర్కొన్నారు. వెల్లడించారు. సొంత వినియోగంతోపాటు రిటర్నులకు వీలున్న పెట్టుబడి వ్యూహాలతోనూ ఆస్తులను కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల కంపెనీ మొత్తం రియల్టీ పోర్ట్‌ఫోలియోపై పూర్తిస్థాయిలో సమీక్ష చేపట్టినట్లు తెలియజేశారు. తద్వారా కంపెనీకి లభిస్తున్న రిటర్నులు, ఆర్జన(ఈల్డ్స్)ను సమీక్షించడంతో పాటు.. మరింత మెరుగైన రిటర్నులకున్న అవకాశాలను అన్వేషించనున్నట్లు వివరించారు. అటు పాలసీదారుల రిటర్నులను పెంచడంతోపాటు.. ఇటు సంస్థ లాభదాయకతను మెరుగుపరిచే లక్ష్యం పూర్తిస్థాయిలో విశ్లేషిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇండిగో లాభాలకు ఫారెక్స్ సెగ.. క్యూ4లో రూ.2,537 కోట్ల నష్టం



**న్యూఢిల్లీ :** దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో లాభాలకు ఫారెక్స్ సెగ గట్టిగానే తాకింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ. 2,536.9 కోట్ల నష్టాలను చవిచూసింది. గడిచిన త్రైమాసికంలో సంస్థ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్నదని, ముఖ్యంగా నిర్వహణ సమస్యలు అధికం కావడం, రూపాయి తరుగుదల మొత్తం లాభాలపై ప్రతికూల ప్రభావం చూపిందని ఇండిగో పేర్కొంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ. 3,067.5 కోట్ల లాభాన్ని గడించింది. అలాగే సమీక్ష కాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన మూడు శాతం ఎగబాకి రూ. 23,830.7 కోట్లకు చేరుకున్నట్టు ఇండిగో వివరించింది.

# నేరుగా ఆర్థిక శాఖ బృందాలే వచ్చేస్తున్నాయ్

### విధానాల రూపకల్పనకు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ

### దేశవ్యాప్తంగా పరిశ్రమల సందర్శనకు ఆర్థిక శాఖ కసరత్తు

**న్యూఢిల్లీ:** ఆర్థిక విధానాలు .. బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనకు, పశ్చిమాసియా సంక్షోభంపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోతగిన చర్యల గురించి క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఫ్యాక్టరీలు, పరిశ్రమ క్లస్టర్లను సందర్శించడంపై కేంద్ర ఆర్థిక శాఖలో భాగమైన ఆర్థిక వ్యవహారాల విభాగం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ఆర్థిక శాఖలోని అదనపు కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి లేదా డైరెక్టర్ సారథ్యంలో అయిదుగురు వరకు సభ్యులతో బృందాలను ఏర్పాటు చేస్తారు. ఈ బృందాలు భారీ, మధ్య, చిన్న తరహా తయారీ యూనిట్లను సందర్శిస్తాయి. వివిధ రంగాల వ్యాప్తంగా విధానాలు, నిర్వహణపరమైన సవాళ్లను పరిశీలిస్తాయి. మౌలిక సదుపాయాలు, రెగ్యులేటరీ అవరోధాలు, సరఫరా వ్యవస్థలో అవాంతరాలు, నిధుల లభ్యతపరమైన సవాళ్లు, నైపుణ్యాల్లో కొరత, సాంకేతికత వినియోగం మొదలైన అంశాలు వ్యాపారాలపై చూపుతున్న ప్రభావాల గురించి నేరుగా తెలుసుకుంటాయి. ఒక్కో విడతలో కనీసం రెండు స్టార్టప్‌లతో పాటు తయారీ, ఇన్‌ఫ్రా, పరిశోధనలు తదితర రంగాల సంస్థలను సందర్శించి, పరిస్థితుల గురించి బృంద సభ్యులు తెలుసుకుంటారు. కొన్ని రంగాలపై ప్రభుత్వం గణనీయంగా వ్యయం చేస్తున్నప్పటికీ, వివిధ కారణాలరీత్యా ప్రైవేట్ పెట్టుబడులు ఇంకా పుంజుకోవడం లేదు. పశ్?చమాసియా సంక్షోభం వల్ల రూపాయి బలహీనపడటం, క్రూడాయిల్ రేట్లు పెరగడం తదితర సవాళ్లు వీటికి తోడయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ కసరత్తు ప్రాధాన్యం సంతరించుకుంది.




# వాహనదారులకు షాక్.. సీఎన్‌జీ ధరలు మళ్లీ పెంపు

ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లో వాహనదారులకు మరోసారి ఇంధన భారం పెరిగింది. మహానగర్ గ్యాస్ లిమిటెడ్ (ఎంజీఎల్) సీఎన్‌జీ ధరలను కిలోకు రూ. 2 పెంచింది. దీంతో సీఎన్‌జీ ధర కిలోకు రూ. 84 నుంచి రూ. 86కు చేరుకుంది. శనివారం నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి.

**పీఎన్‌జీ ధరలకూ పెరుగుదల**

సీఎన్‌జీతో పాటు గృహ వినియోగానికి ఉపయోగించే పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) ధరలను కూడా ఎంజీఎల్ పెంచింది. యూనిట్‌కు 50 పైసలు పెంచడంతో ప్రస్తుతం వినియోగదారులు యూనిట్‌కు రూ. 52 చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల 31 లక్షలకు పైగా కుటుంబాలపై ప్రభావం పడనుంది.

**పెరుగుతున్న గ్యాస్ సేకరణ ఖర్చులే కారణం**

దేశీయ గ్యాస్ కేటాయింపులు తగ్గడం, అధిక ధరలతో గ్యాస్‌ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడటం, రూపాయి విలువ క్షీణించడం వంటి కారణాలతో గ్యాస్ సేకరణ వ్యయం గణనీయంగా పెరిగిందని ఎంజీఎల్ వెల్లడించింది. అయినప్పటికీ ఖర్చులను తగ్గిస్తూ వినియోగదారులకు గరిష్ఠ ప్రయోజనాలు అందించే మార్గాలను అన్వేషిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఇటీవలి కాలంలో సీఎన్‌జీ ధరలు పెరగడం ఇది రెండోసారి. గత మే 14న కూడా ఎంజీఎల్ కిలోకు రూ. 2 చొప్పున ధరలను పెంచింది. తాజా పెంపుతో ఆటోరిక్షాలు, ట్యాక్సీలు, బస్సులు సహా సీఎన్‌జీ ఆధారిత రవాణా సేవల నిర్వహణ వ్యయాలు మరింత పెరగనున్నాయి. ముంబై, థానే, నవీ ముంబైతో పాటు ఎంఎంఆర్‌లోని ఇతర ప్రాంతాల్లో ఈ ధరల పెంపు అమలులోకి వచ్చింది. ఎంజీఎల్ గ్యాస్ సరఫరా నెట్‌వర్క్ కళ్యాణ్, రాయ్‌గఢ్, రత్నగిరి, లాతూర్, ఉస్మానాబాద్, చిత్రదుర్గ, దావణగెరె వంటి ప్రాంతాలకు కూడా విస్తరించి ఉంది.

**పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే ఇంకా చౌకే**

ధరలు పెరిగినా కిలోమీటరుకు అయ్యే నిర్వహణ వ్యయపరంగా సీఎన్‌జీ ఇప్పటికీ పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే చౌకైన ప్రత్యామ్నాయంగానే కొనసాగుతోంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ. 111.21గా, డీజిల్ ధర రూ. 97.83గా నమోదైంది. దీంతో రవాణా రంగంపై ఇంధన వ్యయాల భారం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.




# మళ్లీ హిట్ వికెట్‌గా సాయి సుదర్శన్ ఔట్.. ఐపీఎల్ చరిత్రలో అరుదైన అప్రతిష్ట

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌లో సాయి సుదర్శన్‌ని దురదృష్టం వెంటాడుతోంది. ఇప్పటికే క్వాలిఫయర్-1లో హిట్ వికెట్‌గా ఔటైన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్.. తాజాగా క్వాలిఫయర్-2లోనూ అదే తరహాలో పెవిలియన్ చేరాడు. వరుసగా రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటవడంతో సాయి సుదర్శన్ ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డును తన పేరిట నమోదు చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజస్థాన్ బౌలర్ బ్రిజేష్ శర్మ వేసిన 13వ ఓవర్‌లో సాయి సుదర్శన్ దురదృష్టవశాత్తు హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ ఓవర్‌లో ఐదో బంతిని బ్రిజేష్ శర్మ ఫుల్‌టాస్‌గా వేయగా, సాయి సుదర్శన్ ఆఫ్‌సైడ్ వైపు భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. బంతి బౌండరీ దిశగా వెళ్లినప్పటికీ, షాట్ ఆడే క్రమంలో అతని చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లపై పడింది. దీంతో బేల్స్ కిందపడటంతో అంపైర్లు అతడిని హిట్ వికెట్‌గా ప్రకటించారు. ఈ ఔట్‌పై కామెంటరీ బాక్స్‌లో ఉన్న మాజీ భారత కోచ్ రవిశాస్త్రి సరదాగా స్పందించారు. "ఫెవికాల్ ఎక్కడ? బంక జిగురు ఎక్కడ?" అంటూ చమత్కరించడంతో ప్రేక్షకులు నవ్వుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కూడా సాయి సుదర్శన్ హిట్ వికెట్‌గా ఔటయ్యాడు. దీంతో వరుసగా రెండు ఐపీఎల్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటైన తొలి బ్యాటర్‌గా అతడు అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. అయితే ఈ దురదృష్టకర ఔట్‌కు ముందు సాయి సుదర్శన్ మరో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనింగ్ భాగస్వామిగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో సాయి హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, గిల్ అద్భుత శతకంతో జట్టుకు బలమైన పునాది వేశాడు.మరోవైపు ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు చేసింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 96 పరుగులతో చెలరేగగా, రవీంద్ర జడేజా 45 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం గుజరాత్ టైటాన్స్ ఛేదనలో సాయి సుదర్శన్ హిట్ వికెట్ ఘటన మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా, "అయ్యో సాయి.. మళ్లీ అదే దురదృష్టం", "ఇంత మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌కు ఇలా జరగడం బాధాకరం" అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.




## 53 కేజీల కేటగిరీలో.. వినేశ్ పోగట్ ఫస్ట్ విక్టరీ

న్యూఢిల్లీ : ఆసియా క్రీడల కోసం జరుగుతున్న సెలక్షన్ ట్రయల్స్ బౌట్‌లో రెజ్లర్ వినేశ్ పోగట్ విక్టరీ కొట్టింది. ఇవాళ జరిగిన ఓపెనింగ్ బౌట్‌లో ఆమె 7-1 స్కోరు తేడాతో రెజ్లర్ జ్యోతిపై విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్న వినేశ్ ఆ తర్వాత బౌట్ సాగుతున్న కొద్దీ మెరుగైన గేమ్‌ను ప్రదర్శించింది. తొలుత పుష్ పాయింట్, ఆ తర్వాత డబుల్ లెగ్ అటాక్‌కు దిగింది. ప్రత్యర్థికి ఎటువంటి పాయింట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడింది. ఇక సెకండ్ పీరియడ్‌లో వినేశ్ పోగట్ పూర్తిగా డామినేట్ చేసింది. రైట్ లెగ్ అటాక్‌ను వాడుకుని 3-0తో ఆధిపత్యం చాటింది. రెజ్లర్ జ్యోతి కూడా లెగ్ అటాక్‌కు దిగినా.. ఆ ఫైట్‌లో వినేశ్ విజేతగా నిలిచింది. కౌంటర్ అటాక్‌లో వరుసగా రెండు క్విక్ మూవ్స్‌తో 7-0 స్కోరు సాధించింది వినేశ్. జ్యోతి ఒక పుష్ ఔట్ పాయింట్ గెలుచుకున్నది. వినేశ్ తన తర్వాత బౌట్‌లో నిషాతో ఆడనున్నది. రెజ్లర్ వినేశ్‌కు తొలుత రెజ్లింగ్ సమాఖ్య సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆమె సుప్రీంను ఆశ్రయించింది. అయితే 53 కేజీల కేటగిరీలో వినేశ్ ఆడేందుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.



# స్పోర్ట్స్

## హిత్ శర్మ వద్దు.. ముంబై కెప్టెన్‌గా అతడే సరైనోడు




ఐపీఎల్-2026 సీజన్‌లో ఘోర ప్రదర్శన తర్వాత ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తీవ్రమైన మానసిక ఒత్తిడి, అంతర్గత విభేదాలు, శారీరక అలసటతో సతమతమవుతున్న ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. ముంబై ఫ్రాంచైజీని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది సీజన్ మధ్యలోనే పాండ్యా తన నిర్ణయాన్ని టీమ్ మేనేజ్‌మెంట్‌కు తెలియజేసినట్లు ఐపీఎల్ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఐపీఎల్-2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ యాజమాన్యం రోహిత్ శర్మను తప్పించి మరి తమ జట్టు పగ్గాలను హార్దిక్‌కు అప్పగించింది. కానీ వారి నమ్మకాన్ని పాండ్యా నిలబెట్టుకోలేకపోయాడు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత సీజన్‌లో క్వాలిఫయర్-2 వరకు ముంబైని పాండ్యా తీసుకొచ్చాడు. కానీ తాజాగా ఎడిషన్‌లో మాత్రం పాండ్యా కెప్టెన్‌గా, వ్యక్తిగత ప్రదర్శన పరంగా దారుణంగా విఫలమయ్యాడు. 14 మ్యాచ్‌లు ఆడిన ముంబై ఇండియన్స్ కేవలం నాలుగింట గెలిచి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. దీంతో ముంబై ఇండియన్స్ యాజమాన్యం కూడా హార్దిక్ కెప్టెన్సీపై అసంతృప్తిలోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఐపీఎల్-2027కు ముందు పాండ్యా నేరుగా మెగా వేలంలోకి వస్తాడా? లేదా ట్రేడింగ్ పద్ధతి ద్వారా మరేదైనా జట్టుతో ఒప్పందం కుదుర్చుకుంటాడా అనేది ఇంకా స్పష్టత లేదు. దీంతో వచ్చే ఏడాది సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఐదు టైటిల్స్‌ను అందించిన రోహిత్ శర్మ మరోసారి ముంబై జట్టు పగ్గాలను చేపట్టేందుకు సిద్దంగా లేదని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ముంబై తదుపరి కెప్టెన్ ఎవరన్న విషయంపై భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. "ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ బెస్ట్ ఛాయిస్. మళ్లీ రోహిత్ శర్మను కెప్టెన్‌గా నియమించడం అనేది వెనక్కి అడుగు వేయడమే అవుతుంది. ఎందుకంటే రోహిత్ వయస్సును కూడా పరిగణలోకి తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో సూర్యనే బెటర్" అని జాఫర్ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు.



## ఓటీటీలో దూసుకెళ్తున్న 'డ్రింకర్ సాయి'

ధర్మ మహేష్ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో ధర్మ మహేశ్ హీరోగా నటించిన చిత్రం 'డ్రింకర్ సాయి'. 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ చిత్రం 2024 డిసెంబర్‌లో థియేటర్స్‌లో విడుదలై యావరేజ్ టాక్ సంపాదిం చుకుంది. కానీ దాదాపు ఏడాదిన్నర ఓటీటీలోకి వచ్చి.. ఇక్కడ మంచి టాక్‌తో దూసుకెళ్తోంది. జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ఫ్రీ ఆన్ జీ5 విభాగంలో టాప్-1 ట్రెండింగ్ మూవీగా దూసుకుపోతూ ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. ఈ సినిమాలో ఒక సాధారణ యువకుడి జీవితంలో జరిగే పరిణామాలను, అతని ప్రేమ, ఆత్మగౌరవం, భావోద్వేగ సంఘర్షణలను ధర్మ మహేష్ ఎంతో నేచురల్‌గా నటించారు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. అందుకే థియేటర్లలో మంచి పేరు తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో మరింత పెద్ద స్థాయిలో ఆదరణ పొందుతోంది. అలాగే ఈ చిత్రంతో బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్ అందుకున్నారు ధర్మ మహేష్. హీరోయిన్‌గా నటించిన ఐశ్వర్య శర్మ తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఆమెకు ధర్మ మహేష్‌తో ఉన్న కెమిస్ట్రీ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే రీతూ చౌదరి, పోసాని కృష్ణ మురళీ, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, భద్రం, కిర్రాక్ సీత, ఫన్ బకెట్ రాజేష్, రాజ ప్రజ్వల్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేసి కథను మరింత బలపరిచారు.




## సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో మ్యూజికల్ కామెడీ.. 'రోమాంచకం' ఫస్ట్ లుక్ రిలీజ్

'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్' (రాజూఅతీత్) 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లలో ప్రభాస్ షర్ట్‌లెస్ లుక్‌లో, ఒంటిపై గాయాలు, బ్యాండేజీలతో కనిపించి అభిమానుల్లో భారీ అంచనాలను పెంచేశారు. లాంగ్ హెయిర్, గడ్డం, మీసాలతో ఉన్న ప్రభాస్ లుక్.. సందీప్ వంగా మునుపటి చిత్రం 'యానిమల్'లో రణబీర్ కపూర్ లుక్‌ను గుర్తుచేసేలా ఉందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాలో తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారు.

## రూ.300 కోట్ల క్లబ్‌లోకి 'కరుప్పు'.. బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న సూర్య డివైన్ బ్లాక్‌బస్టర్




తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే రెండు వారాల విజయవంతమైన రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మూడో వారంలోకి కూడా అదే జోరుతో అడుగుపెట్టింది. సాధారణంగా పెద్ద సినిమాల వసూళ్లు రెండో వారానికే తగ్గుముఖం పడుతుంటాయి. కానీ 'కరుప్పు' మాత్రం వీక్‌డేస్‌లో కూడా బలమైన కలెక్షన్లు నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జి.కె. విష్ణు అందించిన అద్భుతమైన విజువల్స్ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. మూడో వారంలో కూడా థియేటర్లలో బలమైన ఆక్యుపెన్సీ కొనసాగుతుండటంతో ఈ చిత్రం ఫైనల్ రన్ ముగిసే సమయానికి మరిన్ని చారిత్రాత్మక రికార్డులు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్య కెరీర్‌లోనే కాకుండా, తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.

## 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్ రిలీజ్.. జూన్ 22 నుండి స్ట్రీమింగ్!




హాలీవుడ్ పాపులర్ ఫాంటసీ డ్రామా సిరీస్ 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. వెస్టరోస్ సామ్రాజ్యంలో ఐరన్ థ్రోన్ కోసం జరిగే భీకర పోరాటాన్ని కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నట్లు తెలుస్తుంది. రక్తపాతం లేకుండా కింగ్స్ ల్యాండింగ్ నగరాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రైలర్ ప్రారంభంలో రాన్యా టార్గేరియన్ చెప్పినప్పటికీ, పరిస్థితులు దానికి భిన్నంగా మారి ఆమె తన డ్రాగన్లు, సైన్యంతో నగరాన్ని ముట్టడించడం, అది అగ్నికీలల్లో చిక్కుకోవడం ఇందులో చూపించారు. ముఖ్యంగా అత్యంత రక్తపాతంతో కూడిన నౌకా యుద్ధంగా పేరొందిన 'బాటిల్ ఆఫ్ ది గల్లెట్'ను ఈ సీజన్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ క్రేజీ సిరీస్ భారతదేశంలో జూన్ 22 నుంచి 'జియోహాట్‌స్టార్' ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

## యాక్షన్ మోడ్‌లో కరిష్మా కపూర్.. ఆసక్తికరంగా 'బ్రౌన్' ట్రైలర్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, "రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఆమెలో ఎన్నో లోపాలు, బలహీనతలు ఉన్నప్పటికీ, జీవితంలో ముందుకు సాగే పట్టుదల ఉంది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి" అని పేర్కొన్నారు. అలాగే నటుడు జిష్షూ సేన్‌గుప్తా మాట్లాడుతూ, ఈ సిరీస్ కేవలం ఒక సాధారణ సస్పెన్స్ థ్రిల్లర్‌లా కాకుండా, ప్రతి పాత్రలోనూ ఎంతో లోతు, భావోద్వేగాలు ఉంటాయని, కోల్‌కతా నగరం ఈ కథలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిందని చెప్పారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.



Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713